WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 9 మే 2025

సంపుటి: 15, సంచిక: 32, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## హెలికాప్టర్ కూలి ఆరుగురి మృతి



డెహ్రాడూన్ మే 8(నిఘా న్యూస్): ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పర్యాటకులతో వెళ్తున్న ఓ హెలికాప్టర్ కుప్పకూలి పోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు పర్యాటకులు మృతి చెందారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరకాశీలో గంగోత్రి వైపు ..మిగతా 2లో



2

## భారత్ పాక్ మధ్య సౌదీ మంత్రి రాయబారం

విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ

# ఒక్కటైన భారతం...

# కొనసాగుతున్న వేట

## పాకిస్తాన్ క్షిపణి వ్యవస్థను నిర్వీర్యం చేసిన భారత్

- దాయాది దుస్సాహసం, దీటుగా బదులిచ్చిన భారత్
- లాహోర్ నుంచి కరాచీ దాకా ముప్పేట దాడులు
- తారస్థాయికి భారత్, పాక్ ఉద్రిక్తతలు
- పూర్తిస్థాయి యుద్ధం దిశగా పరిస్థితులు



- పాకిస్థాన్ ఎంత తీవ్రతతో చేసిందో అదే స్థాయిలో భారత్ ప్రతిస్పందన
- భారత్ సైనిక శిబిరాలను లక్ష్యంగా పాకిస్తాన్ దాడులు
- భారత్ ప్రతికార దాడులతో విఫలమైన పాక్ యత్నాలు
- భారత్‌పై దాడులకు దిగిన పాక్‌కు గుణపాఠం చెప్పిన సైన్యం
- ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో కేంద్రానికి విపక్షాల అండ
- అఖిలపక్ష భేటీ హాజరైన పలువురు నేతలు



### ఇండియన్ ఆర్మీకి చిక్కిన పాకిస్థాన్ పైలట్!

2

### మూడు పాక్ ఫైటర్ జెట్లను కూల్చివేసిన భారత సైన్యం!

ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గురువారం రాత్రి సత్వారీ, సాంబా, ఆర్ఎస్ పురా, ఆర్నియా సెక్టార్లలో పాక్ క్షిపణి దాడులకు ప్రయోగించింది. అయితే పాక్ దాడులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. పాకిస్థాన్ ప్రయోగించిన ఎనిమిది మిస్సైల్స్‌ను విరోచితంగా కూల్చివేసింది. అలాగే రాజస్థాన్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని కూడా కూల్చివేసినట్లు తెలుస్తోంది. వీటితో పాటు రెండు జేఎఫ్17 యుద్ధ విమానాలను సైతం కూల్చివేసిందని సమాచారం. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిహద్దు గ్రామాల ప్రజలను సైరన్లతో భారత సైన్యం అప్రమత్తం చేసింది. ప్రజలంతా తమ నివాసాల్లోనే ఉండాలని భారత సైన్యం హెచ్చరించింది. అఖ్నూర్, కిశ్వార్, సాంబా సెక్టార్లలో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలివేశారు. అలాగే ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. బ్లాక్ అవుట్ పాటిస్తున్నారు.

## రంగంలోకి దిగిన ఐఎన్ఎస్ విక్రాంత్



### కరాచీ నౌకాశ్రయంలో విధ్వంసం!

న్యూఢిల్లీ, మే 8 (నిఘా న్యూస్): భారత వైమానిక దళం తరువాత, ఇప్పుడు నావికాదళం కూడా రంగంలోకి వచ్చింది. అరేబియా సముద్రంలో మోహరించిన ఐఎన్ఎస్ విక్రాంత్ కరాచీని లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించడం ప్రారంభించింది. నావికాదళ దాడి కారణంగా, కరాచీ ఓడరేవుతో సహా నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కరాచీతోపాటు ఒర్మారా ఓడరేవులపై క్షిపణులు ప్రయోగించింది భారత్ నావికా దళం.

## దేశ రక్షణలో రాజీ ముచ్చటే లేదు



### సైనికులకు సంఘీ భావంగా భారీ ర్యాలీ

### హాజరైన సీఎం రేవంత్, ఉద్యోగులు సైనికులు

హైదరాబాద్ మే 8 (నిఘా న్యూస్): ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో చేపట్టిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే అన్నారు.



## జడ్జీల నియామకాలు ఆమోదించని కేంద్రం

దేశంలోని హై కోర్టుల్లో ఏడు లక్షల క్రిమినల్ అప్పీళ్లు పెండింగ్

అలహాబాద్ హై కోర్టులో 79 మంది న్యాయమూర్తులకు ప్రస్తుతం 11 మందే పనిచేస్తున్నారు

2



## కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు

ఈర్లపుడి సభలో కూనంనేని

ఖమ్మం మే 8(నిఘా న్యూస్): ఉగ్రవాదం దేశానికి ప్రమాదమని అది ఏ రూపంలో ఉన్న ఉగ్రవాదాన్ని తుద ముట్టించాల్సిందేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ..మిగతా 2లో

## నదుల ప్రక్షాళన బీజేపీ చేస్తే కరెక్టా!



తెలంగాణలో మూసి పునరుజ్జీవాన్ని అడ్డుకుంటున్నది ఎందుకు

చెరువులు కనుమరుగైతే మానవాళి మనుగడ కష్టం

నాలాల కబ్జాలతో నగర పరిస్థితి అధ్వాన్నంగా మారింది

హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ మే 8 (నిఘా న్యూస్): బుద్ధభవన్‌లో హైడ్రా తొలి పోలీస్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. హైడ్రాకు సమకూర్చిన యంత్రాలు, వాహనాలను సైతం సీఎం ప్రారంభించారు. మన పూర్వీకులు మనకు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మనకు మనుగడ ఉండదని, 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్ నగరాన్ని కాపాడుకునేందుకు హైడ్రా ఉపయోగపడుతోందని తెలిపారు. 76 ఏళ్లలో రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించుకున్నామని, మంచి పరిపాలన అందించేందుకే రాజ్యాంగాన్ని అన్నిసార్లు సవరించుకున్నామని, నగరాభివృద్ధి కోసం గత ముఖ్యమంత్రులు ఎన్నో చట్టాలు చేశారని అన్నారు. 1908లో హైదరాబాద్‌లో ..మిగతా 2లో




## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు శంకుస్థాపన

తిరుపతి మే 8 (నిఘా న్యూస్): ఆవిష్కరణ, పెట్టుబడి కలిసేచోట భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామన్నారు. ఈరోజు ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాదు ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు కంటే పెద్దది. ఇది రాష్ట్రంతో పాటు ..మిగతా 2లో

## అమరావతికి చట్టబద్ధత కల్పించాలి


పునర్విభజన చట్టంలో చేర్చాలని మంత్రివర్గం తీర్మానం

తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చ

జగన్ హయాం నాటి మూడు తీర్మానాలు వెనక్కి

ఎపి కేబినేట్‌లో సమావేశంలో పలు నిర్ణయాలు

అమరావతి మే 8(నిఘా న్యూస్): పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ ..మిగతా 2లో



# ఒక్కటైన భారతం... కొనసాగుతున్న వేట

## ఇండియన్ ఆర్మీకి చిక్కిన పాకిస్థాన్ పైలట్!

మొదటి పేజీ తరువాయి...

ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో దాడులకు దిగిన పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ ధీటుగా బదులిస్తోంది. పాకిస్థాన్ ప్రయోగించిన ఎనిమిది డ్రోన్లు, మిస్సైల్స్‌ను కూల్చివేసింది. అలాగే పఠాన్‌కోట్ సెక్టార్‌లో పాకిస్థాన్‌కు చెందిన మూడు ఫైటర్ జెట్లను కూల్చివేసింది. వీటిలో ఎఫ్ 16, రెండు జేఎఫ్-17 యుద్ధ విమానాలు ఉన్నాయి. వీటిలో ఎఫ్ 16లో ఉన్న పాకిస్థాన్ పైలట్‌ను భారత సైన్యం అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే జలంధర్‌లో పాక్ డ్రోన్లను భారత రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంది. కాగా, పాకిస్థాన్ దాడులను భారత రక్షణ శాఖ అధికారికంగా ధ్రువీకరించింది. జమ్మూ, పఠాన్‌కోట్, ఉధమ్‌పూర్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడిందని వెల్లడించింది. డ్రోన్లు, మిస్సైల్‌తో ఈ దాడులకు తెగబడిందని చెప్పింది. మార్గదర్శకాల ప్రకారం ధీటుగా తిప్పికొడుతున్నామని స్పష్టం చేసింది. ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని స్పష్టం చేసింది. దేశ ప్రజల రక్షణ, సమగ్రతను కాపాడేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు వెల్లడించింది.

## భారత్ పాక్ మధ్య సౌదీ మంత్రి రాయబారం

న్యూఢిల్లీ మే8 (నిఘా న్యూస్): భారత్-పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ, సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబ్కెర్ నేడు దిల్లీకి వచ్చి రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబ్కెర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్-పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడిరచింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు. అక్కడి నాయకులతో చర్చించి, తిరిగి ఇరాన్‌కు వెళ్లారు. ఆ తర్వాత న్యూదిల్లీకి వచ్చారు.

## హెలికాప్టర్ కూలి ఆరుగురి మృతి

మొదటి పేజీ తరువాయి...

వెళ్తున్న ఒక ప్రైవేటు హెలికాప్టర్ గురువారం కూలిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో హెలీకాప్టర్‌లో ఏడుగురు ప్రయాణికులు ఉన్నారు. వారిలో ఆరుగురు మృతి చెందగా ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు, సహాయక సిబ్బంది ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.

## నదుల ప్రక్షాళన బీజేపీ చేస్తే కరెక్టా!

మొదటి పేజీ తరువాయి...

వచ్చిన వరదలు చూసి అప్పటి నిజాం కన్నీరు పెట్టుకున్నారని, కన్నీరు పెట్టుకున్న నిజాం హైదరాబాద్‌కు మళ్లీ అలాంటి పరిస్థితి రావొద్దని భావించారని, గొప్ప ఇంజినీరు మోక్షగుండం విశ్వరయ్యను పిలిపించి హైదరాబాద్‌లో మూసీపై డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారని గుర్తు చేశారు. పాతబస్తీ అంటే వెనుకబడిన ప్రాంతంగా పేరు స్థిరపడి పోయిందని, ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ అని భావించి అభివృద్ధి చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. బెంగళూరులో గత ఏడాది వేసవిలో నీటికరువు వచ్చిందని, చెన్నై, ముంబయి వంటి నగరాల్లో వరదలు వస్తే2, 3 అంతస్థుల భవనాలు మునిగిపోతున్నాయని సీఎం గుర్తు చేశారు. దేశ రాజధాని దిల్లీలో కాలుష్యం పెరిగిపోయి జీవించలేని పరిస్థితి ఏర్పడిందని, మెట్రోపాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు ఉన్నాయని, హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రానీయొద్దని భావించామని అన్నారు. హైడ్రా అంటే ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారని, హైడ్రా అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులు రక్షించేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చిన్న వర్షం వస్తే నగరంలో కాలనీలు మునిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కాలనీలకు వెళ్లే దారులను పెద్దలు ఆక్రమిస్తున్నారని, కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కాలనీల రోడ్లను హైడ్రా రక్షిస్తోందని తెలిపారు. వర్షం వస్తే రోడ్లపై కూలిన చెట్లను హైడ్రా నిమిషాల్లోనే తొలగిస్తోందని, నాలాల ఆక్రమణ వల్లే చెరువుల్లోకి వెళ్లాల్సిన నీరు రోడ్లపై నిలుస్తోందని, లేక్ వ్యూ మోహంతో చెరువుల పక్కన ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకున్నారని, ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌ల నుంచి వ్యర్థాలు, నీటిని చెరువుల్లోకి వదులుతున్నారని తెలిపారు. చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయమని, మూసీని ప్రక్షాళన చేసి నగర వాసులకు మంచి జీవితం ఇవ్వాలని భావించామని అన్నారు. బీజేపీ ప్రభుత్వం గంగానది, యమునా నదిని ప్రక్షాళన చేయటం లేదా, నదుల ప్రక్షాళనను బీజేపీ చేస్తే ఒప్పు మేం చేస్తే తప్పా, మోదీ, యోగి చేస్తే గొప్ప తెలంగాణ ప్రజలు చేసుకుంటే తప్పా మోదీ చేస్తే గొప్ప తెలంగాణ ప్రభుత్వం చేస్తే తప్పా అని సీఎం ప్రశ్నించారు. మూసీలో ఆక్రమణలు తొలగిస్తే రియల్ ఎస్టేట్ పడిపోతుందని దుష్ప్రచారం చేశారని, కంచె గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధి పనులు చేపడితే దాన్ని కూడా అడ్డుకున్నారని, ఐఎంజీ భారత్ అనే సంస్థ చేతిలో ఉన్న 400 ఎకరాల భూములను మేం కాపాడామని తెలిపారు. 400 ఎకరాలు ప్రైవేటు వ్యక్తి చేతిలో ఉంటే గత ప్రభుత్వం పదేళ్లపాటు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం కోర్టులో పోరాడి 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిందని, 400 ఎకరాల్లో కంపెనీలు నిర్మిస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని భావించామని, నగరం అభివృద్ధి కాకుండా, కొత్త ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నారని వివరించారు. హైడ్రా అనేది ప్రత్యేక వ్యవస్థగా అవతరించిందని, హైడ్రాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అధికారాలు ఇచ్చారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనేక అధికారాలు ఒక దగ్గర కేంద్రీకరించడం వల్ల హైడ్రా పని సులభమవుతుందని , బుల్కాపూర్ నాలాకు సంబంధించిన సమస్యను ప్రత్యేక అధికారాలతో హైడ్రా ఒక రోజులోనే పరిష్కరించిందని గుర్తు చేశారు. దుండిగల్‌లో రెండు చెరువుల మధ్య ఉన్న నాలా సమస్యను పరిష్కరించి అక్కడి ప్రజలకు ఊరట కల్పించామని సంతోషం వ్యక్తం చేశారు.సీఎం ఆశయాలకు అనుగుణంగా హైడ్రా శరవేగంగా పని చేస్తుందని వెల్లడించారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని హైడ్రా అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల రక్షణలోనే కాదు విపత్తుల నిర్వహణలోనూ హైడ్రా విశేషంగా కృషి చేస్తోందని స్పష్టం చేశారు. డీఆర్ఎఫ్‌లోకి ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలకు స్వల్ప మార్కులతో కోల్పోయిన వారిని తీసుకున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ రావడం హైడ్రాను మరింత బలోపేతం చేస్తుందని, ఆక్రమణ వెనుకున్న సూత్రధారుల పాత్ర కూడా బయట పడుతుందని తెలిపారు.

---

న్యూఢిల్లీ మే 8 (నిఘా న్యూస్): ఆపరేషన్ సిందూర్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ పేరిట గట్టిగా బదులిచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఆ ఆపరేషన్ గురించి వివరించేందుకు గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన అఖిలపక్ష భేటీకి పలువురు నేతలు హాజరయ్యారు. ఆ సమయంలో ఆపరేషన్ సిందూర్ పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ రాజకీయ పార్టీలకు వివరించారు. కేంద్రం తరఫున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు. కాగా అర్థరాత్రి పాకిస్థాన్ దాడి దాయాది క్షిపణి వ్యవస్థను ధ్వంసం చేసింది.

భారత సరిహద్దులో భారతలోకి కాల్పులకు దిగిన పాకిస్థాన్‌కు ధీటుగా బదులిస్తున్నది. భారత్ లాహోర్ క్షిపణి రక్షణ వ్యవస్థను నిర్వీర్యం, ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పీఓకే, పాక్‌లోని ఉగ్ర స్థావరాల టార్గెట్‌గా ఇండియన్ ఆర్మీ దాడులు జరిగింది. ఈ దాడులు కేంద్రీకృతం అని, రెచ్చగొట్టడానికి కాదని, పాక్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని భారత్ పేర్కొంది. అయితే భారత రక్షణ స్థావరాలపై దాడులకు ప్రయత్నిస్తే అంతే తీవ్రంగా ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే బుధవారం అర్ధరాత్రి సరిహద్దు వెంబడి పాకిస్థాన్ జరిపిన కాల్పులకు భారత్ ప్రతీకార దాడులు జరిపింది.

**లాహోర్ క్షపణి వ్యవస్థ నిర్వీర్యం**

పాకిస్థాన్ మోహరించిన క్షిపణి రక్షణ వ్యవస్థలు లక్ష్యంగా భారత సైన్యం దాడులు జరిపిన భారత్- లాహోర్‌లోని క్షిపణి రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఈ నెల 7అర్థరాత్రి నుంచి భారత సరిహద్దులపై దాడులకు పాకిస్థాన్ ప్రయత్నించింది. డ్రోన్లు, మిస్సైళ్లతో భారత్‌పై దాడికి పాల్పడింది. దీంతో పాక్ డ్రోన్లు, మిస్సైళ్లను నిర్వీర్యం చేసిన భారత క్షిపణి రక్షణ వ్యవస్థ నిర్వీర్యం చేసిందని అధికారులు గురువారం వెల్లడించారు. పాకిస్థాన్ దుస్సాహసం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత సరిహద్దు వెంబడి విచక్షణ రహితంగా కాల్పులకు తెగపడింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్ము, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తల, జలంధర్, లూధియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తర్‌లై, భుజ్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రయత్నించిందని అధికారులు తెలిపారు. డ్రోన్లు, క్షిపణులతో సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు చెప్పారు. అయితే భారత్‌పై పాకిస్థాన్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనట్లు తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల కారణంగా ముగ్గురు మహిళలు, ఐదుగురు పిల్లలు సహా 16మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది.

**భారత్ స్ట్రాంగ్ కౌంటర్**

పాకిస్థాన్ చేసిన ప్రయత్నాలను ఇంటిగ్రేటెడ్ కౌంటర్ అన్‌మ్యాన్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ (గ్రిడ్, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్) తిప్పికొట్టాయని రక్షణ శాఖ తెలిపింది. గురువారం ఉదయం భారత సాయుధ దళాలు పాకిస్థాన్‌లోని అనేక ప్రదేశాలలో వైమానిక రక్షణ రాడార్లు,1 వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. భారత ప్రతిస్పందన- పాకిస్థాన్ ఎంత తీవ్రతతో చేసిందో అది స్థాయిలో ఉంది. అని మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే, లాహోర్‌లోని వైమానిక రక్షణ వ్యవస్థను నిర్వీర్యం అయినట్లు విశ్వసనీయంగా తెలిసిందని రక్షణ శాఖ తెలిపింది.

## కాందహార్ విమాన హైజాకర్ మృతి

**భారత జైళ్లలో ఉన్న మసూద్ అజహర్‌ను విడిపించిన ఉగ్రవాది**

**ఆపరేషన్ సిందూర్‌తో చిరకాల వాంఛ తీరింది**



న్యూఢిల్లీ మే 8(నిఘా న్యూస్): ఆపరేషన్ సిందూర్‌లో భారత్ చిరకాల ప్రతీకారం కూడా తీరింది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-814 హైజాక్‌కు మాస్టర్‌మైండ్, జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ కూడా హతమయ్యాడు. బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్ కాంప్లెక్స్‌పై భారత్ విరుచుకుపడిరది. ఈ దాడిలో జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు కలిపి 14 మంది మరణించారు. వీరిలో రవూఫ్ అజహర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతడి భార్య సహా పలువురు మృతి చెందినట్లు చెబుతున్నారు. రవూఫ్ అజహర్ పలు ఉగ్రదాడుల్లో నిందితుడు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్టు డేనియల్ పెర్ల్ హత్యలో ఇతడు కూడా ఉన్నాడు. 2002లో ఉగ్రవాదంపై రీసెర్చి చేస్తున్న పెర్ల్ కొంత మంది మత పెద్దలను కలిసేందుకు పాక్‌లోని కరాచీకి వెళ్లాడు. కాందహార్ హైజాక్ సందర్భంగా ఉగ్రవాదులు విడిపించిన ఒమర్ షేక్ ఓ హోటల్ నుంచి పెర్ల్‌ను కిడ్నాప్ చేసి హత్య చేశాడు. 1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్‌లో కూడా రవూఫ్ అజహర్ హస్తం ఉంది. ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు చేర్చారు. అక్కడి నుంచి భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి, భారత జైళ్లలో ఉన్న మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్ అనే ఉగ్రవాదులను విడిపించుకొని తీసుకెళ్లారు. ఆ తర్వాతే మసూద్ అజహర్ జైషే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. ఇక 2001లో జరిగిన పార్లమెంట్‌పై దాడి, 2016లో పఠాన్ కోట్ దాడి, 2019లో పుల్వామా బాంబింగ్ వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది. ప్రస్తుతం జైషే మొహమ్మద్ కీలక కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు.

## జడ్జీల నియామకాలు ఆమోదించని కేంద్రం

న్యూఢిల్లీ మే 8 (నిఘా న్యూస్): దేశంలో హైకోర్టు జడ్జీల నియామ కాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్‌లోని హై కోర్టుల్లో 7 లక్షల క్రిమినల్ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. ఈ క్రమంలో హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన పేర్లను త్వరగా సిఫారసు చేయాలని కేంద్రాన్ని కోరింది. ఈ క్రమంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది.

**ఆ కోర్టులోనే ఎక్కువ**

అలహాబాద్ హై కోర్టులో గరిష్ఠంగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అలహాబాద్ హై కోర్టులో 79 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 11 మందే పనిచేస్తున్నారని స్పష్టం చేసింది. అలాగే 94 మంది ఉండాల్సిన బాంబే హైకోర్టు 66 మంది న్యాయమూర్తులతో పనిచేస్తోందని వెల్లడించింది.

'కలకత్తా హై కోర్టులో మొత్తం 72 మంది న్యాయమూర్తులు ఉండాలి. అక్కడ 44 మంది న్యాయమూర్తులతో హై కోర్టు పనిచేస్తోంది. దిల్లీ హైకోర్టులో ప్రస్తుతం 41 మంది జడ్జీలు ఉన్నారు. అక్కడ సాధారణంగా 60 మంది న్యాయమూర్తులు ఉండాలి. హై కోర్టు న్యాయమూర్తుల కొరత వల్ల క్రిమినల్ అప్పీళ్లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను అరికట్టాల్సి ఉంది' అని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొలీజియం సిఫార్సులను త్వరగా క్లియర్ చేయాలని సుప్రీం కోర్టు ధర్మాసనం కోరింది. హైకోర్టు జడ్జీల నియామకానికి సంబంధించిన పెండింగ్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం త్వరగా క్లియర్ చేస్తుందని ఆశిస్తున్నామని పేర్కొంది.

## కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు

మొదటి పేజీ తరువాయి...

శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు.ఉగ్రవాదంపై పోరుకు భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు.పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడమే కాకుండా కవ్వింపు చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు.భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత సంబురాల్లో భాగంగా గురువారం రఘునాథపాలెం మండల పరిధిలోని ఈర్లపుడిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముందు గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆవిష్కరించారు. మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గడిచిన రెండు దశాబ్దాలలో సంపన్నుల సంఖ్య గణనీయంగా పెరగగా దారిద్ర్యరేఖకు దిగువన జీవించే వారి సంఖ్య క్రమేపి పెరుగుతూ వచ్చిందన్నారు. కుటుంబ అవసరాలకు కనీసం ఖర్చు చేయలేని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబాల సంఖ్య పెరగడం ఇబ్బందికరమన్నారు.మతం మాటున కర్మ సిద్ధాంతాన్ని తీసుకు వస్తున్నారని ఇది ప్రమాదకరమని సాంబశివరావు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అదే పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సైతం పరిగణలోకి తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలో కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం మరో సిద్ధాంతం లేదని ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు ప్రసంగించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి,ఎస్ కె జానిమియా,జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు,తాటి వెంకటేశ్వర్లు,అజ్మీర రామ్మూర్తి, పగడాల మల్లేష్, నాయకులు వరద నర్సింహారావు,బాగం ప్రసాద్,వెంకయ్య,బానోత్ రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి...

దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. రూ.5వేల కోట్లకు పైగా పెట్టుబడితో రాష్ట్రానికి ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను ఎల్జీ తీసుకొచ్చింది. 'మేడ్ ఇన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్' వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుందని లోకేశ్ అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా శ్రీసిటీ యూనిట్‌లో ఎల్జీ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు, ఏపీ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని లోకేశ్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ ఇగురువారం పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడిరది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ ఏర్పడనుందని లోకేశ్ అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు-కు అన్ని రకాలుగా తోడ్పాటు- అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. శుక్రవారం సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు. విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ భేటీకి మరో మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఈ మేరకు మంత్రులు ముందస్తు అనుమతి పొందారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించాలి

మొదటి పేజీ తరువాయి...

చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. తన పక్కన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీట్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిందన్నారు. మరోసారి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.ఇక జలవనరుల శాఖలో కంపెనీల చట్టం కింద జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చెరువుల్లో తవ్విన మట్టిని ఉచితంగా పొలాలకు తరలించేందుకు రైతులకు అనుమతి ఇస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టీటీడీలో అర్బన్ డిజైన్ ప్లానింగ్ సెల్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్టు అవుతుందని కేబినెట్ పేర్కొంది. క్యాపిటల్ అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. 2014 పునర్విభజన చట్టంలో రాజధాని అమరాతి అని లేదని,ఒకసారి పునర్విభజన చట్టంలో రాజధాని అమరావతి అని నిర్ణయిస్తే రాజధానికి చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని పలువురు న్యాయనిపుణులతో పాటు ఇటీవల సీఎం చంద్రబాబును కలిసిన రైతులు కూడా సూచించారు. ఈ క్రమంలో రాజధాని అమరావతిగా నిర్ణయించి కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించారు. 2014 పునర్విభజన చట్టాన్ని కేంద్రంలో ఉన్న ఉభయసభలు ఆమోదించాయి. అందువల్ల వాటికి చట్టసవరణ చేయాలి అంటే రాజ్యసభ, లోకసభ చేయాల్సి ఉండటంతో ఏపీ రాజధాని అమరావతి అని పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానంలో కేంద్రాన్ని అభ్యర్థించారు.

### పాక్ దాడుల్లో 16 మంది పౌరుల మృతి

న్యూఢిల్లీ మే 8 (నిఘా న్యూస్): జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి పాక్ కాల్పుల ఉద్ధృతి కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, రాజౌరి సెక్టార్లలో దాడులు పాక్ కాల్పుల్లో 3 మహిళలు, 5 చిన్నారులతో సహా 16 మంది అమాయకుల మృతి దాయాది చర్యలకు భారత్ బలమైన సమాధానం ఇచ్చిందన్న మహిళా సైనికాధికారులు పాక్ సంయమనం పాటిస్తే, ఉద్రిక్తతలు పెంచబోమని స్పష్టీకరణ సరిహద్దు గ్రామాల ప్రజలపై కాల్పులు జరిపి 16 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్నందునే ఇవాళ పాకిస్థాన్ పై దాడులు చేయాల్సి వచ్చిందని భారత వాయుసేన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్, పీవోకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి విజయవంతం కాగా, ఈ సాహసోపేత ఆపరేషన్ కు ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషి, వాయుసేన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ నేతృత్వం వహించారు.

## మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ గ్రామీణ పర్యాటకానికి ప్రచారం

హైదరాబాద్ మే8 (నిఘా న్యూస్): అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణ లోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్‌ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది.ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు- తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడిరది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది.

కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడిరది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్టు థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు-చేసిన పేరిణి నృత్యంను తిలకిస్తారు. 15న యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16న మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామంలో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. మొత్తంగా తెలంగాణ టూరిజానికి ప్రాముఖ్యత ఏర్పడనుంది.

## ఆదర్శ కళాశాల ఉత్తమ విద్యార్థులను సన్మానించిన కలెక్టర్



**పెబ్బేరు, మే 8 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలోని ఆదర్శ కళాశాలకు చెందిన విద్యార్థినిలు ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించారు. అందుకుగాను వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసిలో పెబ్బేరు పట్టణానికి చెందిన జ్యోతి 434 సాధించింది, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కళ్యాణి 988 మార్కులు సాధించగా అత్యుత్తమ ప్రతిభ సాధించినందుకు ఆదర్శ పాఠశాలలో మొదటి ర్యాంకు వచ్చినందున ఆదర్శ కళాశాల విద్యార్థినిలను కలెక్టర్ ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించే విధంగా ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ తూర్పుంటి నరేష్ కుమార్ అధ్యాపకులు వేణు చిన్న గోపాల్ రమేష్ పకీరయ్య గంగాధర్ విజయలక్ష్మి మంగమ్మ బుచ్చయ్య మోసి చిన్నయ్య నరసింహులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**లోకేశ్వరం, మే 8 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని రైతు వేదిక నందు 37 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం అందిస్తూ చెక్కులను పంపిణీ చేసిన ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధనలో భాగంగా ప్రతి అర్హులైన కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. పేద కుటుంబాల కుమార్తెల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఈ పథకాలు ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని ఇప్పుడున్న రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలు కూడా సరిగ్గా నెరవేర్చడం లేదని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేవరకు ప్రజల పక్షాన పోరాడుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మోతీరాం, ఎంపీడీవో రమేష్, బిజెపి మండల అధ్యక్షులు బొడికే సాయన్న, మండల నాయకులు, మెండే శ్రీధర్, మాజీ పిఎస్ఈఎస్ చైర్మన్ చిన్నారావు, ప్రజా ప్రతినిధులు, సంబధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా వాసవి మాత రథోత్సవం



**ఉప్పల్, మే 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం చేపట్టిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్లోని రామాలయంలో వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన రథోత్సవంలో ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ రథోత్సవం ఉప్పల్ సాత్ స్వరూప్ నగర్ లోని కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో బిక్కుమళ్ళ రమేష్ గుప్త, బిక్కుమళ్ళ అశోక్ గుప్త, బిక్కు మల్ల సుధాకర్ గుప్త, బిక్కుమళ్ళ దయానంద్ గుప్త, బిక్కు మల్ల రవి గుప్త, బిక్కు మల్ల సంతోష్ గుప్తా, బిక్కు మల్ల జగన్ గుప్త, బిక్కుమాల సంతోష్ గుప్త, పాలడుగు సంతోష్, దాల్చా రాకేష్, రేణిగుంట కిరణ్, హరి గుప్త, నరేష్ గుప్త, ఉప్పు శంకర్ గుప్తా, శ్రావణ గుప్త, శ్రీకాంత్ గుప్త, మహేష్ గుప్త, ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, నగర మేయర్



**వరంగల్, మే 8 (నిఘా న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 30 వ డివిజన్ పరిధిలోని కాకతీయ జువలాజికల్ పార్క్ లోపల రూ. కోటి రూపాయలతో అంతర్గత రోడ్డు నిర్మాణం బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు గురువారం నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ జూ పార్క్ సందర్శన కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుడదని ప్రత్యేక దృష్టితో నిధులను కేటాయించమని అన్నారు. వర్షాకాలం నాటికి పనులను పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. రానున్న రోజుల్లో జూ పార్క్ అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంగా తీయని విషం మింగుతున్న జనం

- జిల్లాలో కాయల పక్వానికి నిషేధిత రసాయనాల వాడకం
- కార్బయిడ్, ఇథిలిన్ విరివిగా వినియోగం..
- ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు
- రోగాలు కొని తెచ్చుకుంటున్న ప్రజలు
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు





**పెబ్బేరు, మే 8 (నిఘా న్యూస్):** పండ్లల్లో రారాజు ఏదంటే అందరూ టక్కున చెప్పే పేరు మామిడి ఆ పేరు వింటేనే చాలా మందికి నోరు ఊరుతోంది. వేసవి వచ్చిందంటే చాలు మామిడి పండ్లు మార్కెట్‌లోకి ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తుంటారు. ప్రజలు ఇంత ఇష్టంగా తినే ఈ పండ్లు ప్రస్తుతం విషంతో సమానంగా మారుతున్నాయి. కృత్రిమ పద్ధతిలో కాయలను రసాయనాలతో మాగపెట్టడం వల్ల అవి తింటున్న ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. సహజ పద్ధతిన పండిన పండ్లను తినడం వల్ల మన శరీరానికి ఎంత మంచి జరుగుతుందో ఈ కృత్రిమ పద్ధతి వల్ల మక్కించిన పండ్లతో అంతకు రెట్టింపు నష్టం జరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎండాకాలం ముఖ్యంగా మామిడి పండ్ల సీజన్, దీనిని అదునుగా చేసుకుని పలువురు వ్యాపారులు మామిడి కాయలను కార్బయిడ్, ఇథిలిన్ కెమికల్స్‌తో పక్వానికి పెట్టి పండ్లుగా మార్చి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. జిల్లాలోని పెబ్బేరు,వనపర్తి, కొత్తకోట, వీపనగండ్ల, చిన్నంబావి, అమరచింత, ఆత్మకూరు ప్రాంతాల్లో ఫ్రూట్ మార్కెట్, పలు గోదాంలలో నిబంధనలకు విరుద్ధంగా రసాయనాలను వాడి పండ్లను మక్క పెట్టి ప్రజలకు అందిస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అయిన ఫుడ్ కంట్రోల్, మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది.

రసాయనాలతో పక్వానికి పండ్లు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సహజ సిద్ధంగా గడ్డిలో మమిడి పండ్లను మక్కించాల్సి ఉంటుంది. దీనికి వారం నుంచి 10రోజుల సమయం పట్టే అవకాశం ఉండ దంతో వ్యాపారులు అత్యాశతో రెండు, మూడు రోజుల్లోనే పండ్లు మక్కేల చేస్తున్నారు. మామిడి తోటల నుంచి నేరుగా దిగుమతి చేసుకున్న కాయలను గోదాంలకు తరలించి కెమికల్స్‌తో రెండు, మూడు రోజుల్లోనే పండ్లుగా మార్చి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. రెండు, మూడేళ్ల క్రితం కార్బయిడ్‌తో పండ్లను మక్కించేవారు. రెండేళ్ల క్రితం హైకోర్టు ఆంక్షలు విధించడంతో ఇథిలిన్‌తో మాగ పెడుతున్నారు. కార్బయిడ్, ఇథలిన్ ఎంత మెతాదులో వాడాలో తెలియని వ్యాపారులు, ఇష్టారీతిన వినియోగిస్తూ మామిడి పండ్లతో పాటు అరటి, సపోట, పప్పాయి వంటి పండ్లను నానాబెట్టి మక్కిస్తున్నారు. దీంతో పండ్లు రెండు, మూడు రోజుల్లోనే మక్కి మార్కెట్‌లోకి వచ్చేస్తున్నాయి. బంగారు వర్ణంలో పండ్లు బాగానే ఉన్నా అవి విషతుల్యం అవుతున్నాయి.

కెమికల్స్ తో మాగబెట్టే పండ్లు విషతుల్యం అవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవి తినడం ఆరోగ్యం సంగతి దేవుడికి ఎరుకు, రోగాలు మాత్రం పక్కా వస్తాయని పేర్కొంటున్నారు. అల్సర్, కాలేయం, గొంతునొప్పి, రక్తహీనత, కిడ్నీ, నరాల సంబంధిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. సహజ సిద్ధంగా మాగపెట్టిన పండ్లను తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

### అధికారుల పర్యవేక్షణ కరువు..

జిల్లాలో ప్రజా ఆరోగ్యాన్ని పట్టించుకున్నవారే కరువయ్యారు. ఆహార కల్తీనియంత్రణ శాఖ, మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు వస్తే తప్ప దాడులు చేయడం లేదని పేర్కొంటున్నారు. దాడి చేసిన సమయంలో కొన్ని శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపగా వచ్చిన రిపోర్టులు ఆధారంగా చర్యలు తీసుకుంటున్నారు. కానీ కాయలను పక్వానికి తెచ్చే ముందే వ్యాపారులకు అవగాహన కల్పించి సహజ పద్ధతిలో మక్కపెట్టేలా చర్యలు తీసుకుంటే కొంతలో కొంతైన బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

### గుర్తు పట్టడం ఇలా...

కార్బయిడ్, ఇథలిన్‌తో మాగపెట్టిన పండ్లను గుర్తించడానికి నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. మామిడి పండ్లపై ఆకుపచ్చని మచ్చలు ఉంటాయి. పసుపు వర్ణం ఎక్కువ ఈ పండు తినే సమయంలో నోట్లో కొంచెం మంట, కడుపులో నొప్పి, గొంతు నొప్పి ఉంటుంది. డయేరియా ఉంటే కార్బయిడ్ వాడినట్లు గుర్తించాలి. సహజ సిద్ధంగా మాగితే ఆకుపచ్చ మచ్చలు, పసుపు రంగు కనిపించనట్లుగా ఉంటాయి. పండును కోసినప్పుడు గుజ్జు ఎరుపు, పసుపు కలిసినట్లు ఉంటుంది. పండ్లలో రసం ఎక్కువగా ఉంటుంది. తొడిమే లోపలికి పోతోంది. ఈ విషయమై సంబంధిత అధికారులను సంప్రదించగా ఎవరూ అందుబాటులో లేరు.

# ఆపరేషన్ సక్సెస్‌పై న్యాయవాదుల ర్యాలీ




**కోరుట్ల, మే 8 (నిఘా న్యూస్):** కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిందని ఈ సక్సెస్ భారత్ సైనికులకు అంకితమని కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ అన్నారు. భారత సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల లోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భారత్ – పాక్ మధ్య జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిస్తున్న శౌర్యానికి సంఘీభావం తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కోర్టు నుంచి జాతీయ రహదారి వెంబడి బైకులపై న్యాయవాదులు జాతీయ జెండాలు పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రధాన కూడళ్ల వద్ద బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో దేశ రక్షణకు ఇది కీలకమైన అడుగని పేర్కొన్నారు. ఆర్మీ వీరులు ధైర్య సాహసాలకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ నిలుస్తుందని మునుముందు భారత సైన్యం తీసుకునే చర్యలు ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్, జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సుతారి నవీన్ కుమార్, ఫసియోద్దీన్, లైబ్రరీ సెక్రెటరీ మర్రిపల్లి గంగాధర్,జూనియర్ ఎగ్జిక్యూటివ్ రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు గంధ్ర ప్రవీణ్ కుమార్, తోకల రమేష్,ఆడెపు వినోద్, గాంధారి శ్రీనివాస్, జూనియర్ నాయవాదులు అల్లె రాము, బద్రి సృజన్, లావుడ్యా రాకేష్, గణేష్, వివేక్, శ్రీనివాస్, అనిల్, రాజు, రాజేందర్, రమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### ప్రజాసంఘాల జేపీసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్




**హన్మకొండ, మే 8 (నిఘా న్యూస్):** మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి వారితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరుపాలని ప్రజా సంఘాల జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దామెర మండలంలోని ఊరుగొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో వేల కోట్ల విలువచేసే సహజ వనరులను,ఖనిజ సంపదను కార్పోరేట్లకు ధారాదత్తం చేయడం కోసం అమాయక గిరిజనులను చంపుతున్నారని,దేశ ప్రజలను చంపడమే ఆపరేషన్ లక్ష్యమా అని వనరులను కార్పోరేట్లకు దోచిపెట్టడమే రాజ్యాంగ సూత్రమా అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నప్పటికీ వారిని ఎన్కౌంటర్ చేయడం తగదని ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కర్రెగుట్టల నుండి కేంద్ర ప్రభుత్వ బలగాలను వెనక్కి రప్పించి మావోయిస్టులతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ తెలంగాణ కొమురయ్య,ప్రజాసంఘాల జేఏసీ హనుమకొండ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిర్యాల కుమార్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పల్లెర్ల సతీష్,నల్లా నరసయ్య, పోలేపాక చేరాలు,అక్కెళ్ళి అనిల్, పోలేపాక కుమార్,కందికొండ దామోదర్,నల్లా బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధికి కూలీలకు నీడ కరువు

- ఎండకు ఎండుతున్న కూలీలు,
- నెల రోజులుగా మండుతున్న ఎండలు
- ఇంటి నుంచే బాటిళ్లలో నీళ్లు



**పెబ్బేరు, మే 8 (నిఘా న్యూస్):** ఉపాధి పనులు చెరువులు, కుంటలు,వాగుల్లో పల్లెలకు దూరంగా జరుగుతూ ఉంటాయి. అక్కడ దాదాపు ఎటువంటి నీడ ఉండదు. అందుకనే పనులు జరిగే చోట నీడ కోసం టార్పాలిన్ పట్టలను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. అయితే ప్రస్తుతం మండల వ్యాప్తంగా ఎక్కడో ఒకటో,అరా తప్ప మిగిలిన చోట్ల కూలీలకు నీడ కోసం ఎటువంటి ఏర్పాట్లు లేవు. పనులు చేస్తున్న చోట్ల ఏవైనా చెట్లు ఉంటే.. అక్కడే కూలీలు నీడకు చేరుతున్నారు. ఎటువంటి చెట్లు లేనిచోట ఎండకు ఎండుతున్నారు. పనులు జరుగుతున్న చోట కనీసం నీటి సౌకర్యం కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు. పని ప్రదేశంలో తాగునీరు ఉండాలి. టార్పాలిన్ల ద్వారా నీడ కల్పించాలి. మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. ఇవీ ఉపాధి హామీ పథకం కూలీలకు కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఉండాల్సిన కనీస సౌకర్యాలు. కానీ చాలా చోట్ల ఎటువంటి ఏర్పాట్లు కానరావడం లేదు. అయినప్పటికీ కూలి డబ్బుల కోసం కష్టజీవులు చెమట్లు కక్కుతూ పనులు చేపడుతున్నారు. ఈ శ్రమజీవుల అవస్థలను కళ్లప్పగించి చూస్తున్న అధికారుల్లో చలనం లేకపోవడం విశేషం. వేసవి కాలం కావడంతో రోజురోజుకు ఎండలు మండి పోతున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచే భానుడు నిప్పులు కక్కు తున్నాడు. ఇంట్లో ఉన్నా ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇటువంటి వేడి వాతావరణంలో పనిచేసే కూలీలు పలుచోట్ల వడదెబ్బకు గురవుతున్నారు. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ఉపాధి హామీ చట్ట నిబంధనల మేరకు పని ప్రదేశాల్లో కూలీలకు టెంట్లు, తాగునీరు,మెడికల్ కిట్స్ వంటి సదుపాయాల్ని అందుబాటులో ఉంచాలి. పనులను పర్యవేక్షిస్తున్న ఉపాధి సిబ్బంది కూలీలకు నీడ ఏర్పాటు చేసే విషయంపై తగిన శ్రద్ధ చూపడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా ఉపాధి కూలీలకు ప్రతిరోజూ నీళ్ళకు ఐదు రూపాయలు, తట్టబుట్టకు మూడు రూపాయలు,గడ్డపారకు పదిహేను రూపాయలు ఇచ్చేది. అయితే ప్రస్తుతం ఇవి ఇవ్వడం లేదు. పని అంచనాలో మాత్రం వీటితో కలిపి పంపుతున్నారు. మండల వ్యాప్తంగా తాగునీటిని కూలీలు ఇంటి వద్ద నుంచే తెచ్చుకుంటున్నారు. నీటికి సంబంధించి బిల్లులను కూలీలకు చెల్లించే పే స్లిప్ లో ఇస్తున్నట్లు ఉపాధి సిబ్బంది తెలిపారు.

## రోడ్డు పనులు పరిశీలించిన తహశీల్దార్ సాయి ప్రసాద్



**గోకవరం, మే 8 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన గోకవరం ఎరుకల దిబ్బ దగ్గర రైతులు పొలం లోకి వెళ్ళే దారిలో మండల పరిషత్ నిధులతో సుమారు 15 లక్షల రూపాయలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం పని జరుగుచున్నది. కొన్ని కారణాలవల్ల రోడ్డు నిర్మాణం పనులు ఆగినవి. గురువారం ఈ పనులను స్థానిక తహశీల్దార్ సాయి ప్రసాద్ ని స్వయంగా తీసుకొచ్చి రహదారి పనుల కోసం, అక్కడ సమస్యలను ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇనుకోటి బాపన దొర అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ కిట్లను అందజేసిన ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ, మే 8 (నిఘా న్యూస్):** రాజానగరం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి క్రియాశీలక సభ్యత్వ కిట్ల విభాగానికి సంబంధించిన వ్యక్తులు వచ్చి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో ఈ సంవత్సరం సుమారు 18 వేల సంఖ్య నమోదు చేసిన క్రియా వాలంటీర్లకు క్రియాశీలక కిట్లను అందజేయడం జరిగింది. అనంతరం క్రియాశీలక కిట్లను ఏ గ్రామానికి ఆ గ్రామం వేరుచేసి, ఆయా గ్రామాలకు సంబంధించి కిట్లను తీసుకు వెళ్లే విధంగా ఏర్పాట్లను చేశారు. త్వరలోనే సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ సభ్యత్వ కిట్లు ఆయా గ్రామాల వారీగా అందజేయ బడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుద్ధం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నాగార్జునసాగర్ సిఐ శీను నాయక్



**నాగార్జునసాగర్, మే 8 (నిఘా న్యూస్):** పట్టణంలోని ప్రజలందరూ ఐక్యంగా ఉండి మతసామరస్యాన్ని కాపాడాలని సాగర్ సిఐ శీను నాయక్ కోరారు. గురువారం నాడు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ మతాల చెందిన పెద్దలతో సామరస్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాకిస్తాన్ కి భారతదేశానికి మధ్య జరుగుతున్న ఘర్షణల నేపథ్యంలో ప్రజలందరూ కూడా ఐక్యంగా ఉండాలని ఎటువంటి బూటకపు ప్రచారాలను నమ్మకూడదని ఎవరైనా మతాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలలో పోస్టింగ్స్ పెడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఎవరైనా నిరసనలు ధర్నాలు ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా పోలీస్ అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజలందరూ కూడా ఐక్యంగా ఉండి మన భారతదేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతయిందో అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ ఎస్సై సంపత్ తదితరులు ఉన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి



**వలిగొండ, మే 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నేటి శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రైతు వేదిక నందు జరుగును. కావున సకాలంలో హాజరై కార్యక్రమం జయప్రదం చేయగలరని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# మాజీ సీఎం జగన్ ను కలిసిన గుల్లా ఏడుకొండలు



**గోకవరం, మే 8 (నిఘా న్యూస్):** తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉభయ గోదావరి జిల్లాల ఎస్సి సెల్ జోనల్ ఇంచార్జి, జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ లీగల్ అడ్వైజర్ గుల్లా ఏడుకొండలు కలిశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసుల గురించి, అరెస్టుల గురించి మాట్లాడారు. అక్రమ కేసులకు భయపడితే కూటమి ప్రభుత్వ అక్రమాలను బయట పెట్టలేమని, తెగువతో ముందుకు వెళ్తున్న సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ అండగా నిలబడి వారికి అన్ని విధాల న్యాయ సహాయం అందించాలని నియోజకవర్గ సమన్వయ కర్తలతో కలిసి పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాలని జగన్ సూచించారని గుల్లా ఏడుకొండలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని, సంక్షేమం అందించిన మన ప్రభుత్వానికి విధ్వంసం సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు అతికొద్ది కాలంలోనే తెలుసుకున్నారని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందుకు వెళ్లాలని ప్రజలు మనకోసం ఎదురు చూస్తున్నారని మాట్లాడారన్నారు. జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి, మాజీమంత్రి తోట నరసింహం గురించి ప్రస్తావించారు. జగన్ పిలుపుతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పార్టీ శ్రేణులను సమన్వయ పరుస్తున్న తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారని రానున్న రోజుల్లో మరింత ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జగన్ సూచించారని గుల్లా ఏడుకొండలు తెలియజేశారు.


# మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డికి బిఆర్ఎస్ నేతల నివాళులు



**హబ్సిగూడ, మే 8 (నిఘా న్యూస్):** ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు బండారి రాజిరెడ్డి పార్థివ దేహానికి బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బన్నాల మాట్లాడుతూ బండారి రాజిరెడ్డి అకాల మరణం ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు తీరని లోటని, అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న మనిషి అని, రాజకీయ నాయకులకు నైతిక విలువలతో కూడి ఉన్న స్వభావం ఉండాలని నిస్వార్థంతో ప్రజలకు సేవ చేయాలని చెప్పే నాయకుడు ఇక లేరని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, చేర్యాల శ్రీనివాస్, బంటి గౌడ్ తదితరులు నివాళులర్పించారు.

# లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్**



**ధర్మపురి, మే 8(నిఘా న్యూస్):** శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను గురువారం రోజున ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో 11వ తేదీ ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి తిరు కళ్యాణోత్సవ మహోత్సవంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి క్యాంపు కార్యాలయంలో విప్ అడ్లూరిని కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పత్తిపాక గ్రామంలో పలు సమస్యలు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గర హైమస్ లైట్స్ ఏర్పాటు,పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి ల్యాగలమర్రి వరకు రోడ్డు నిర్మాణం,గ్రామంలో యువకుల కొరకు ఓపెన్ జిమ్ మంజూరు చేయాలని విప్ అడ్లూరి దృష్టికి తీసుకెళ్లగా త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏదుల్ల అంజయ్య, ఏఎంసి డైరెక్టర్ కోల శ్రీనివాస్,సీనియర్ నాయకులు బైరి వెంకన్న, పూసల మల్లేశం,అన్నెడ నరసింహారెడ్డి, విజయగిరి లచ్చయ్య,యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేషవేణి మహేష్ పాల్గొన్నారు.

# నిర్దిష్ట లక్ష్యాల పైనే సైనిక దాడులు

- మన త్రివిధ దళాల యుద్ధ నైపుణ్యానికి నిదర్శనాలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**కడప, మే 8 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గంలో, పర్యాటకులు, అమాయకులైన భారత పౌరులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులైన ముష్కరులను భారత ప్రభుత్వానికి, పాకిస్తాన్ ప్రభుత్వం బేషరతుగా అప్పగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాద శిక్షణ శిబిరాలను లక్ష్యంగా చేసుకొని భారత త్రివిధ దళాల సైన్యం సమన్వయంతో సమర్థవంతంగా నిర్దిష్ట లక్ష్యాలపైనే దాడులు చేయటం, భారత సైనికుల యుద్ధ నీతిని, వ్యూహాన్ని, నైపుణ్యాన్ని, ప్రతిభను ప్రదర్శించిందని, ప్రపంచ దేశాల ప్రశంసలు అందుకునే విధంగా "భారత మిలిటరీ ఆపరేషన్" ఉందన్నారు. దేశ సమగ్రతను, ప్రజల సమైక్యతను పరిరక్షించే విధంగా భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని, కొనసాగాలని ఆశించారు. పాకిస్తాన్ పాలకుల మనుగడ ఉగ్రవాదులపై ఆధారపడి ఉందని విమర్శించారు. చైతన్యవంతులైన ప్రజలే జమ్మూ కాశ్మీర్ సమాజాన్ని ఉగ్రవాద చర్యల నుండి రక్షించుకోవాలని, స్థానిక ప్రజలే వారి సమస్యలను ఐక్యంగా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. యుద్ధాలు లేని ప్రపంచం కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, జనరల్ కౌన్సిల్, అంతర్జాతీయ న్యాయస్థానాలు, శక్తివంతంగా పనిచేయాలని కోరారు. అమాయక ప్రజల మానవ హరణ ఎవరు చేసినా అది ఉగ్రవాద చర్య అవుతుందని వారు అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి త్రీవిధ దళాలు పిఓకే లో ఉన్న ఉగ్రవాద శిబిరాలు అన్నిటిని ధ్వంసం చేయాలని ప్రపంచ మానవాళి కోరుకుంటుందన్నారు. ప్రపంచంలోని ఏ మతమైనా శాంతిని, మానవమనుగడను, పురోగమనాన్నీ కోరుకుంటాయని తెలిపారు. ఏమతఉన్మాదమైన మానవహరణ, విధ్వంసం కోరుకుంటాయని, ప్రజలు ఐక్యంగా ఎదుర్కోవాలని కోరారు.

# ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మక నిర్ణయం

**మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ**



**మేడ్చల్, మే 8(నిఘా న్యూస్):** పహల్గాం ఉగ్రదాడిని తిప్పికొడుతూ భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై చేసిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన నేపథ్యంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయని భారత సైన్యం వీర పరాక్రమాలకు ఇది నాంది అని సుమారు 25మంది హిందువులను విచక్షణా రహితంగా చంపిన ఉగ్రవాదులకు, దాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ ద్వారా 9ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి భారత్ దెబ్బను పాకిస్థాన్ కు రుచి చూపించిందని సామాన్య ప్రజలకు ఏలాంటి నష్టం లేకుండా సైన్యం చేసిన ఈ ఆపరేషన్ సిందూర్ విశ్వవ్యాప్తంగా భారత్ గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని మరోసారి చాటి చెప్పిందని ఇదే స్ఫూర్తితో ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని యావత్ భారత ప్రజలు ఒక్కటై భారత సైన్యానికి, భారత ప్రభుత్వానికి అండదండగా ఉంటారని, భవిష్యత్తులో ఉగ్రవాదం అనే ఊసే లేకుండా చేసే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా ప్రతి భారతీయుడు అప్రమత్తంగా ఉంటూ మన భారత సైన్యానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ,ఉగ్రవాద దాడిలో బలైన అమరులకు మరోసారి నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు.

# శాంతి భద్రతలకు పూర్తిగా సహకరిస్తాం

- జర్నలిస్టులపై తప్పుడు ఆరోపణలతో కేసులు నమోదు చేయకండి
- జిల్లా ఎస్పీని కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్



**సంగారెడ్డి, మే 8 (నిఘా న్యూస్):** సమాజ సంక్షేమం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులపై రాజకీయ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, తప్పుడు కేసులు పెడుతున్నారని సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాజకీయ నాయకుల అవినీతిని, ప్రజలను మోసం చేసే చర్యలపై వార్తలు ప్రచురిస్తే, సంబంధం లేని కేసులు పెడతామని పోలీసులు తెలపడం సరైనది కాదని పేర్కొన్నారు. తమ తప్పులను దాచుకోవడానికి పోలీసులకు తప్పుడు సమాచారాన్ని ఇస్తున్నారని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలీసులు తగిన స్థాయిలో విచారణ చేయకుండా జర్నలిస్టులపై చర్యలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సభ్యులు, జిల్లాలో శాంతి భద్రతలపై చర్చించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సాయినాథ్ మాట్లాడుతూ రాజకీయ నేతల దుర్వినియోగాలను అరికట్టేందుకు జర్నలిస్టులు తమ వంతు బాధ్యతను నిర్వహిస్తున్నారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మా పూర్తి సహకారం అందిస్తాం,జిల్లా ఎస్పీ కి హామీ నిచ్చారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జర్నలిస్టులపై ఫిర్యాదులు వస్తే, పూర్తి స్థాయి విచారణ అనంతరమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ తెలిపింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఎర్ర వీరేందర్ గౌడ్, వసంత్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# నాభార్డ్ సబ్సిడీలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**రీజనల్ హెడ్ బి శ్రీనివాస్**




**సిద్దిపేట, మే 8 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా పరిధిలోని వెనుకబడిన యువతీ యువకులు, రైతులు, వారి ఆర్థిక ఎదుగుదల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, నాబార్డ్ సబ్సిడీ రుణాలతో పాటు ఎన్నో స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నాయని జిల్లా రీజనల్ ప్రధాన బ్యాంక్ కార్యాలయం అధికారి బి శ్రీనివాస్ వివరించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంలో నాబాడ్ డీఈవో రాధిక, డిడిఎం నిఖిల్ రెడ్డి, జిల్లా ఎల్డిఎం బి. హరిబాబులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బ్యాంకులన్ని ఆర్థిక లావాదేవిల్లల్లో ఏలాంటి ఒడిడోడుకులు లేకుండా లాభసాటిలో కొనసాగుతున్నాయంటే అందుకు ఖాతా దారులు, రైతులు, లావాదేవిలకు ప్రాధాన్యతనిస్తున్నారు. కనుక వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నాబార్డ్ సబ్సిడీ రుణాలు, నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి పథకాలగురించి ప్రతి ఖాతా దారుడికి, రైతులకు తెలిసే విదంగా చూడాలని అన్నారు. ఉపాధి కల్పన పథకాలకు ప్రథమ స్థాయిలో ఎంపికైనా లబ్ది దారులు యాభై వేల ఋణం తీసుకున్నట్లయితే ఆ తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండ తిరిగి చెల్లించడం వల్ల, రుణ గ్రస్థులకు కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఇప్పటికి సిద్దిపేట జిల్లా పరిధిలో 65 యూనియన్ బ్యాంక్ శాఖలను కలిగి ఉందని, ఆయన బ్యాంకుల అధికారులు ఆర్థిక చేరికలను ప్రోత్సహించేవిదంగా ఖాతా దారులకు వివరించాలని తెలిపారు. అనంతరం స్వయం ఉపాధి పథకాల రుణ గ్రహీతలకు తొమ్మిది కోట్ల రూపాయలను అందజేసినట్లు తెలిపారు.

# గంగమ్మ జాతరలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**తిరుపతి, మే 8(నిఘా న్యూస్):** గంగజాతర మూడవ రోజు బండ వేషంతో భక్తులు గంగమ్మతల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ఉదయం గంగమ్మ ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ ప్రాంగణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాను రాను పెరగునున్న భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్స్ నిర్వహణపై ఈఓ జయకుమార్ ను అడిగి తెలుసు కున్నారు. కాగా ఆలయ ప్రాంగణంలో తాతయ్యగుంట గంగమ్మ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. మజ్జిగ ప్యాకెట్స్ ను భక్తులకు నేరుగా ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ టిడిపి నాయకులు మహేష్ యాదవ్, ఆముదాల తులసీ, చంద్రారెడ్డి, జనసేన నాయకులు రాజా రెడ్డి, జీవకోన సుధాకర్, బాబ్జీ, పోటుకూరు ఆనంద్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, ప్రభాకర్ రెడ్డీ, కొండా రాజ్ మోహన్, రమేష్ నాయుడు, వంశీ, మల్లిశెట్టి లక్ష్మీ, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**



**వలిగొండ, మే 8(నిఘా న్యూస్):** వలిగొండ మండలం జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వం మంచినీరు,నీడకు టెంటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలని రోజువారి కూలీ చెల్లింపుతో పాటు పారా,గడ్డపార,తట్టలకు ప్రభుత్వం చెల్లిస్తున్న ఇతర బిల్లులు ఎంత ఇస్తున్నారో తెలిసేందుకు 'పే'సిప్పులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎండాకాలంలో పని చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలైన మంచినీరు, నీడకు టెంట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించడం లేదని ఎండకు కూలీలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే కనీస సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారానికొక్క సారి కూలీ డబ్బులు చెల్లించాలని, పనిముట్లైన గడ్డపార, పార, తట్టలు ప్రభుత్వం ఇవ్వడం లేదని వెంటనే పనిముటను అందించాలని గడ్డపార మెనకు 200 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పథకానికి నిధులను సక్రమంగా ఇవ్వకుండా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని దీనికి వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త ఉపాధి హామీ కూలీల గ్రామీణ హర్తాళ్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలందరూ పాల్గొని ఉపాధి హామీ చట్ట రక్షణకై నిధుల విడుదల కూలీల సమస్యల పరిష్కారానికై పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చేగురి నగేష్, చేకూరి మారయ్య, రవి, రామచందర్, యాదయ్య, కూలీలు చేగురి భారతమ్మ, బొల్లెపల్లి రత్నమ్మ, యేచూరి లలిత, వంగూరి పద్మ, చేగురి ఎల్లమ్మ,పోచమ్మ,సాలమ్మ లావణ్య,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్ ను రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్నాక డివిజన్ పార్టీ నాయకులు భూపతి లక్ష్మణ్, లింగం గౌడ్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మే 8(నిఘా న్యూస్)

# నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం



**మేడ్చల్, మే 8(నిఘా న్యూస్):** ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సేవలు కల్పించేందుకు, వారు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి ఇతర అంశాలపై తగు సూచనల కోసం నేడు మధ్యాహ్నం 03.00 గంటల నుండి 04.00 గంటల వరకు మేడ్చల్ డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు డీఎం ఎ.సుధాకర్ తెలిపారు. కావున ప్రయాణీకులు సా.03.00 గ.ల నుండి 04.00 గ.ల వరకు ఫోన్. 9959226152 నంబర్ ద్వారా తగు సూచనలు చేయాలని కోరారు.


# నేరస్తులను గుర్తించడంలో... సీసీ కెమెరాల పాత్ర అమోఘం

**నారాయణపేట జిల్లా మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి**



**నారాయణపేట, మే 8 (నిఘా న్యూస్):** నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని నారాయణపేట జిల్లా మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి అన్నారు. మరికల్ పట్టణంలో పాత కుర్వ గేరీ కాలనీలో శివాలయంలో సుమారు లక్ష రూపాయలతో 8 సీసీ కెమెరాలను కాలనీ పెద్దలతో కలిసి గురువారం మరికల్ పోలీసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని తెలిపారు. కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన కాలనీ భద్రత పెరుగుతుందని, దొంగతనాలు నిర్మూలించడానికి, అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాలు ఉండడం వల్ల కాలనీ భద్రత నిత్యం పోలీసులు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు మరికల్ సర్కిల్ పరిధిలో కాలనీలలో గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ కోరారు. ఈ సందర్భంగా కుర్వగేరి కాలనీ పెద్దలు జగదీష్, బసప్ప, శరత్ బాబు, తిప్పయ్య, వీరన్న లను కాలనీ ప్రజలను సిఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ రాములు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బండారి రాజిరెడ్డికి ప్రభాకర్ నివాళి



**హైదరాబాద్, మే 8 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు విలువలకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ నాయకుడు బండారు రాజిరెడ్డి మరణం సమాజానికి తీరని లోటు వారి ఆత్మకు సద్గతి ప్రాప్తించాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నోటి దుర్వాసనకు డాబర్ ఆయుర్వేద చికిత్స



**హైదరాబాద్, మే 8 (నిఘా న్యూస్):** నోటి దుర్వాసన ప్రధానంగా నోటిలో బ్యాక్టీరియా పేరుకుపోవడం వల్ల వస్తుందని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ హాలిటోసిస్ చిగుళ్ల వ్యాధి లేదా నోరు పొడిబారడం వంటి అంతర్లీన సమస్యకు సంకేతం అన్నారు. లవంగం, వేప, పుదీనా వంటి యాంటీ బాక్టీరియల్ లక్షణాలతో కూడిన డాబర్ రెడ్ పేస్ట్ దీర్ఘకాలిక తాజాదనాన్ని అందించడానికి ఈ సహజ పదార్థాల శక్తిని ఉపయోగిస్తుందని అన్నారు. డాబర్ రెడ్ పేస్ట్‌కు ఐడిఏ సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్ లభించిందని పేర్కొన్నారు.

# కీర్తన గోల్డ్‌ను ప్రారంభించిన న్యాయవాది గొరిగే మల్లేష్



**పీర్జాదిగూడ, మే 8 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో ఉప్పల్ డిపో ప్రక్కన గొరిగే కాంప్లెక్స్‌లో కీర్తన గోల్డ్‌ను రాష్ట్ర బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు, న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.లక్ష్మణ్ రావు, ఒగ్గు ధర్మయ్యలు క్యాషియర్ క్యాబిన్, సేఫ్టీ లాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శారద, కోటేశ్వర్ రావు నీలం శ్రీనివాస్ రాజేష్ కుమార్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపబడే పిరియాడికల్ తణిఖీ నివేదిక సందర్భంగా ఎనుమాముల మార్కెట్ ప్రాంగణంలో గల ఈ.వి.ఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డ్ హాజరు, సమయపాలన రిజిస్టర్లను కలెక్టర్ తణిఖీ చేసారు. ఈవిఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సిసి కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్, మే 8 (నిఘా న్యూస్):



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ నుండి వేములకొండ (గుట్టల మధ్య) గ్రామానికి పోయే దారిలో మూడు రోజుల క్రితం రాత్రి భారీ వర్షంతో చెట్టు విరిగి రోడ్డుమీద పడినది ఇప్పటివరకు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రాత్రి ప్రయాణం చేసి వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. ఇది అధికారుల నిర్లక్ష్యం అధికారుల పనితీరు ఇలా ఉంది.

– వలిగొండ, మే 6(నిఘా న్యూస్):

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి భూమి పూజ




**రైల్వేకోడూరు, మే 8 (నిఘా న్యూస్):** కోడూరు పట్టణంలోని పాతబజార్ ప్రాంతంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నూతన నిర్మాణానికి శుభారంభంగా భూమి పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొన్నారు.భక్తుల సహకారంతో, స్థానిక ప్రజల ఆశీస్సులతో ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కూటమి నేతలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీళ్లు అమ్మడం.. కొనడం నేరంగా పరిగణించే రోజులు రావాలి

**ఇంద్ర ఆర్కేడ్ లో చలివేంద్రం ప్రారంభం**

**అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇ. నరసింహా చారి**




**హబ్సిగూడ, మే 8(నిఘా న్యూస్):** సామాజిక సేవలో భాగంగా ఇంద్ర ఆర్కేడ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దాతల సహాయంతో స్ట్రీట్ నెంబర్8, హబ్సిగూడలో ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. శుద్ధమైన మంచినీటి తో చలివేంద్రం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై ఉన్న నీటిని అమ్మడం కొనడం నేరంగా పరిగనించే రోజులు రావాలని ఆశిస్తూ అని ఉన్న నినాదం చూపారులను, పాదాచారులను ఆకర్షిస్తూ ఆలోచింపచేసేదిగా ఉంది. ఈ కార్యక్రమానికి ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇ.నరసింహ చారీ, సెక్రటరీ సరళ, ట్రెజరర్ జగదీశ్వర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కైలాషపతి, బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్ శాంతి కుమార్ దాతలు జయరాం సీమ శ్రీవాస్తవ ఎన్ వి ఎస్ మూర్తి, హరిహర వర్మ, శ్రీ లక్ష్మి, ప్రీతీ, అపర్ణ, రియాంష్, రిషాన్, క్రిషిక కమలాశ్రీ, ఆరుష్, సాయి దుర్గ, మహేశ్వరీ పాల్గొన్నారు.ఽ

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**మేడ్చల్, మే 8(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ 16వ వార్డు లో మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు విజ్ఞప్తి మేరకు సీఎంఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో దాదాపు వంద మందికి పైగా ప్రజలు హెల్త్ చెకప్ చేసుకోవడంతో పాటు వారికి కావలసిన మందులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ హాస్పిటల్ ఇన్చార్జి దుర్గా ప్రసాద్ రెడ్డి, మహేందర్, రాజశేఖర్ రెడ్డి, సరోజ, జ్యోతి పాల్గొన్నారు.

# లంచం కేసులో... తప్పించుకున్న లైన్ మెన్ శివ మల్లేష్

- అసిస్టెంట్ లైన్మెన్ కోసం ఏసీబీ అధికారులకు గాలింపు
- విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారంటూ వినియోగదారులకు బెదిరింపులు డబ్బులు డిమాండ్ చేసి తృటిలో తప్పించుకుని పరారైన గోల్నాక సెక్షన్ లైన్ మెన్
- గతంలోనూ లైన్ మెన్ పై ఫిర్యాదుల వెల్లువ
- పట్టించుకోని టీజీఎస్పీడీసీఎల్ అధికారులు



**అంబర్‌పేట, మే 8(నిఘా న్యూస్):** విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారంటూ కస్టమర్ కు బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన అంబర్ పేట సబ్ డివిజన్ (టీజీఎస్పీడీసీఎల్ ) పరిధిలోని గోల్నాక సెక్షన్ అసిస్టెంట్ లైన్ మెన్ శివ మల్లేష్ అవినీతి బాగోతం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సెక్షన్ పరిధిలోని అన్నపూర్ణ నగర్ కు చెందిన ఓ కస్టమర్ తన ఇంట్లో ఉన్న పాత మీటర్ స్థానంలో కొత్త మీటర్ కోసం టీజీఎస్పీడీసీఎల్ కు దరఖాస్తు చేసుకొని రూ. 4050 డిడి చెల్లించాడు. ఇటీవల కొత్త మీటర్ మంజూరు కావడంతో అసిస్టెంట్ లైన్ మెన్ శివ మల్లేష్ కస్టమర్ ఇంట్లో మీటర్ బిగించాడు. ఇదే క్రమంలో పాత మీటర్ కు ఇరువైపులా ఉన్న సీల్ తొలగించి మీరు (ట్యాపరింగ్) విద్యుత్ చౌర్యానికి పాల్పడినారంటూ అసిస్టెంట్ లైన్ మెన్ శివ మల్లేష్ సదరు కస్టమర్ ను బెదిరించినట్లు తెలిసింది. విద్యుత్ చౌర్యానికి పాల్పడినందుకు అధికారులు మీకు భారీ ఫైన్ విధిస్తారని కస్టమర్ ను హెచ్చరించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తనకు రూ.50 వేలు లంచం ఇస్తే అన్ని తాను చూసుకుంటానని, మీకేం ఇబ్బంది ఉండదు అంటూ అసిస్టెంట్ లైన్ మెన్ కస్టమర్ తో నమ్మ బలికినట్లు తెలిసింది. చివరికి ఇద్దరికి మధ్య రూ. 30 వేలకు బేరం కుదిరింది. అసిస్టెంట్ లైన్మెన్ డబ్బులు డిమాండ్ చేస్తున్న విషయమై సదరు కస్టమర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే బుధవారం సాయంత్రం అంబర్ పేట అలీ కేఫ్ చౌరస్తాలోని శివానంద్ హోటల్ కు వస్తే డబ్బులు ఇస్తానంటూ కస్టమర్ అసిస్టెంట్ లైన్మెన్ కు చెప్పాడు. అయితే ముందు జాగ్రత్తగా అసిస్టెంట్ లైన్మెన్ శివ మల్లేష్ తనతోపాటు తన ఇంటి వద్ద ఉండే పారేపల్లి సంతోష్ ను తన బైక్ పై ఎక్కించుకొని హోటల్ వద్దకు వచ్చాడు. శివ మల్లేష్ బైక్ పై కూర్చుని ఉండి, తనతోపాటు ఉన్న సంతోష్ ను డబ్బులు తీసుకురమ్మని హోటల్ లోకి పంపించాడు. కస్టమర్ సంతోష్ కు డబ్బులు ఇస్తుండగా అక్కడే కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారులు అతడిని పట్టుకున్నారు. ఈ విషయాన్ని దూరం నుండి గమనించిన శివ మల్లేష్ అక్కడి నుండి బైక్ పై పారిపోయాడు. అతని కోసం ఏసీబీ అధికారులు గాలిస్తున్నారు. గతంలోనూ అసిస్టెంట్ లైన్ మెన్ శివ మల్లేష్ కస్టమర్ల వద్ద లంచాలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధికారులకు సమాచారం లేకుండా అసిస్టెంట్ లైన్మెన్ శివ మల్లేష్ ఏరియాలో అవినీతి కార్యక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# కోర్టు ఆదేశాలను ధిక్కరించిన వ్యక్తి అరెస్ట్



**ఘట్‌కేసర్, మే 8 (నిఘా న్యూస్):** కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిన పట్టించుకోకుండా మూడేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న వ్యక్తిని ఘట్కేసర్ పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ పంపారు. ఘట్కేసర్ పోలీసులు తెలిపిన కథనం ప్రకారం హైదరాబాదు నల్లకుంటకు చెందిన ఈ సురేందర్ రెడ్డి మరో నలుగురు వ్యక్తులు గొర్రెముల గ్రామంలోని సర్వే నెంబరు 740 పార్ట్, 341 పార్ట్, 742 పార్ట్ లోని మొత్తం ఆరు ఎకరాలు ఈ ఆరు ఎకరాలలో ప్లాట్లుగా చేయబడిన భూమిని వేర్వేరు అమ్మకపు పత్రాల కింద కొనుగోలు చేశారు. దీంతో కట్కూరి ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి అదే సర్వే నంబర్లు 6292 చదరపు గజాల విస్తీర్ణాన్ని జిపిఏ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్ 15909/2005 గల డాక్యుమెంట్ను చూసి కొనుగోలు చేశాడు. కొంత కాలానికి తన భూమిని ఎ.వీరయ్య పి. సోమిరెడ్డిలకు విక్రయించాడు. రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్ 6317/06, 6318/06 ఇట్టి భూమిని ప్రభాకర్ రెడ్డి ఇతర వ్యక్తులను మోసం చేసి వారికి మరో మారు అమ్మి రిజిస్టర్ చేయడంతో కొనుగోలు చేసిన వారు మోస పోయామని గ్రహించి ప్రభాకర్ రెడ్డి పై 2011లో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి బెయిల్ పై విడుదలైన తర్వాత మరల ఒరిజినల్ సేల్ కం జిపిఏ లింకు డాక్యుమెంట్ నెంబర్తో 31 నకిలీ దస్తావేజులను తయారు చేసి సురేందర్ రెడ్డి కొనుగోలు చేసిన భూమిని లార్డ్ ఏరియాగా భౌతికంగా చూపించి సమస్యలు సృష్టించాడు. దీంతో ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని సురేందర్రెడ్డి ఘట్కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఘట్కేసర్ పోలీసులు ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి 2019లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అయితే మూడు సంవత్సరాలుగా నిందితుడు కట్కూరి ప్రభాకర్ రెడ్డి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతుండడంతో ప్రభాకర్ రెడ్డి పై కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీంతో ఘట్కేసర్ పిఎస్ హెడ్ కానిస్టేబుల్ అంజయ్య, మరో కానిస్టేబుల్ సురేష్ కలిసి పక్కా సమాచారంతో హైదరాబాద్ కొండాపూర్ లో పట్టుకుని వెంటనే కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండ్ విధించినట్లు సిఐ పరుశురాం తెలిపారు.

# రైస్ కార్డు పొందుటకు అర్హతలు తెలిపిన ఎమ్మార్వో



**పలమనేరు, మే 8(నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త బియ్యం కార్డు బియ్యం కార్డు పొందే వ్యక్తి ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ స్థానికుడు అయ్యి ప్రజాసాధికార సర్వే అనగా హౌస్ హోల్డ్ మాపింగ్ లో తప్పనిసరిగా ఉండవలెను.ఏ సచివాలయం పరిధిలో మ్యాప్ అయ్యి వుంటారో ఆ సచివాలయం పరిధిలో మాత్రమే బియ్యం కార్డు అప్లై చేసుకోవాలి. ఖచ్చితంగా ఆధార్ డీటెయిల్స్ ఆ గ్రామానికి చెందినవి మాత్రమే అయ్యి ఉండాలని,ఇప్పటి వరకు ఎవరికీ అయితే బియ్యం కార్డు లేదో అనగా ఆ వ్యక్తి వాళ్ళ అమ్మ గారి బియ్యం కార్డు లో కానీ అత్త గారి కార్డు లో కానీ లేని వారికి మాత్రమే కొత్త బియ్యం కార్డు ఇవ్వబడును. బియ్యం కార్డులో వ్యక్తులను జోడించడం చిన్నపిల్లల్ని యాడ్ చేయడానికి వారి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, పెళ్లి అయిన వధువు ని జోడించుటకు వారి మ్యారేజ్ సర్టిఫికెట్ లేదా ఆధార్ కార్డులో వారి యొక్క భర్త పేరు వున్నచో దానిని పరిగణలోకి తీసుకోవడం జరుగును ఖచ్చితంగా ఆధార్ కార్డు అడ్రస్ ఆ గ్రామానిది అయ్యి ఉండవలెను. బియ్యం కార్డు విభజన బియ్యం కార్డు విభజించడానికి ముందు వారు ప్రజాసాధికార సర్వే లో సెపరేట్ గా ఉండవలెను. లేనిచో విభజించుట కుదరదు. బియ్యం కార్డులో వ్యక్తిని తొలగించుట చనిపోయిన వ్యక్తిని మాత్రమే మనం బియ్యం కార్డు నుంచి తొలగించడం జరుగును.అలా కాకుండా చాలా మంది మా అబ్బాయి అమెరికాలో వున్నాడు. తను సంపాదించేది మాకు పెడతాడా కార్డులో నుంచి తీసేయండి ప్రజాసాధికార సర్వేలో నుంచి తప్పించి మాకు బియ్యం కార్డు ఇవ్వమని అడుగుతున్నారు. అలాంటివాళ్ళకి గవర్నమెంట్ వారు మళ్ళీ ఆప్షన్ ఇచ్చినపుడు మాత్రమే చేయటం జరుగును అని గమనించగలరు.

**ఆధార్ సీడింగ్ కరెక్షన్..**

తప్పుగా వున్నా ఆధార్ నీ అలా వదిలేసి కొత్త ఆధార్ తో ముందుగా ప్రజాసాధికార సర్వే లో యాడ్ అయిన తరువాత మాత్రమే ఆధార్ సీడ్ చేస్తారని, అడ్రస్ చేంజ్ చేసుకోవాలంటే ఆధార్ అడ్రస్ ఖచ్చితంగా ఆ సచివాలయం అడ్రస్ ఉండవలెను కుటుంబ పెద్ద వేలి ముద్రతో మాత్రమే చేస్తారని, సరెండర్ రైస్ కార్డు బియ్యం కార్డు వద్దు అనుకున్న వారు బియ్యం కార్డు ని సరెండర్ చేసుకోవచ్చునని ఎమ్మార్వో తెలియజేశారు.

## న్యాయవాదుల సమక్షంలో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



**కరీంనగర్, మే 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, భూక్యా రజనీష్ ఆర్ దేవేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా వాసి కావడం మన అదృష్టమని,ఆయన భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామని, అదేవిదంగా ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, కార్యదర్శి ఎస్ శ్రీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు కొత్తకొండ శంకర్, సృజన్ కుమార్, శ్రీరాముల కిషన్, పెంచల లక్ష్మణ్ రావు, బద్దం నర్సింహారెడ్డి, కొత్త ప్రకాశ్, కూర శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, టి. రఘువీర్, మంచికట్ల రాజేశం, కొత్త నరసింహారెడ్డి, వి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**అధికారులతో ఎమ్మెల్యే కాలేరు సమీక్ష**



**అంబర్‌పేట, మే 8(నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గంలో జలమండలికి సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సంబంధిత అధికారులకు సూచించారు. గోల్నాకలోని క్యాంపు కార్యాలయంలో అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, వాటర్ వర్క్స్ అధికారులతో పెండింగ్ పనులపై గురువారం ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబర్ పేట నియోజకవర్గంలో జరగవలసిన మంచినీటి పైప్ లైన్స్, డ్రైనేజీ పైప్ లైన్స్ అభివృద్ధి పనులకై పంపించిన ప్రతిపాదనలకు మంజూరైన మూడు కోట్ల నిధులకు సంబంధించి సమీక్ష జరిపారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న మంచినీటి డ్రైనేజీ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో అంబర్ పేట డివిజన్ కి రూ. 80 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం విష్ణువర్ధన్, ఏఈ లు ప్రదీప్,మాజిద్, రోహిత్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొంగిడి జన్మదిన వేడుకలు



**ఆలేరు, మే 8(నిఘా న్యూస్):** తెలంగాణ తొలి ఉద్యమ నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్,గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆలేరు పట్టణ కేంద్రంలోని హై స్కూల్ దగ్గర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరె పాండు గౌడు సన్మానం చేసి గొంగిడి మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్ ఆలేరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జి. నాగరాజు ఏం సి మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య**




**తిరుపతి, మే 8(నిఘా న్యూస్):** స్మార్ట్ సిటీ నిధులతో నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు గడువు లోపు నాణ్యతతో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న స్విమ్మింగ్ పూల్, సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డిజైన్ స్టూడియో, గ్లో గార్డెన్, గరుడ వారధి తదితర ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులతో గురువారం ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీతో కలసి మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో ఏర్పాటు చేస్తున్న గ్లో గార్డెన్, స్విమ్మింగ్ పూల్ పనుల్లో ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ లో అన్ని విభాగాలకు ఇబ్బంది లేకుండా ప్లాన్ ప్రకారం గదులు కేటాయించాలని అన్నారు. మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ పనులు కూడా ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈఈ రవి, డి.ఈ.లు రాజు, మహేష్, మధు, ఏఓ రాజశేఖర్, సిఎఫ్ఓ మల్లిఖార్జున, వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**





**ఖమ్మం, మే 8 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసీయూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు.

రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆస్పత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కి ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్ లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రులకు వినతిపత్రం అందజేశారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టీజీ ఎంఐడీసీ ఎండి ఫణిందర్ రెడ్డి, ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికో పారిశ్రామిక వేత్తను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**పలమనేరు, మే 8( నిఘా న్యూస్):** స్థానికంగా మనకున్న అవకాశాలను అంది పుచ్చుకుని మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా సాధికారత లో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాథమిక టైలరింగ్ శిక్షణను పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం ఉద్దేశాన్ని డిఆర్డిఏ పిడి శ్రీదేవి మహిళలకు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగకరమైందన్నారు. ప్రాథమిక టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళలకు కుట్టు, డిజైన్ నైపుణ్యాల అందించడంతో వారికి ఆర్థిక, మహిళా సాధికారత కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా ఆర్థిక స్వావలంబనతో పాటు తక్కువ పెట్టుబడితో జీవనోపాధి అవకాశాలు, గ్రామీణ మరియు పట్టణ పేద మహిళలకు ఆదాయ మార్గంగా ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో టెక్స్ టైల్ పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద కంపెనీలు ముందుకు వస్తున్నాయని దీంతో వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణ రెడ్డి, బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, నాయకులు నాగరాజు రెడ్డి, అర్బీసి కుట్టి, గిరిబాబు, నాగరాజు, మదన్, కిరణ్, బీఆర్వీ కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణ




**కరీంనగర్, మే 8 (నిఘా న్యూస్):** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జీ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లయన్ చింతల కిషన్ పటేల్ లయన్ లేడీ చింతల లావణ్య లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లో పెళ్లిరోజు సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం నందు అల్పార వితరణ ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం కారా నగడ్డ కరీంనగర్ నందు పండ్లు బ్రెడ్ వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ చింతల కిషన్ పటేల్, లయన్ లేడీ చింతల లావణ్య ,లయన్ పురుమళ్ళ శ్రీనివాస్, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ కామ్ రెడ్డి నరసింహారెడ్డి, అధ్యక్షులు లయన్ భట్టు రాజేందర్, కార్యదర్శి లయన్ జగన్మోహన్,లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూరెళ్ళ




**ఆత్మకూరు, మే 8 (నిఘా న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాలో డి సి సి బి మాజీ చైర్మన్ టాస్కర్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేందర్ రెడ్డి కేక్ కట్ చేసి రు ఆత్మకూరు ఏ మండలం కూరెళ్ళ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేసినారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య మాజీ సర్పంచ్ ఉప్పల నరసింహ, కోరెళ్ళ మణికుమార్ హనుమంతుల కుమార్ నిమ్మల అశోక్ పున్నం మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భద్రకాళి బద్వేశ్వరుల కళ్యాణ వేడుకలు





**వరంగల్, మే 8 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి వసంతోత్సవం నిర్వహించారు. ఉదయం చతురస్తసేవ, సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహన సేవ)పై అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి బలి ఉత్సవం జరిపిన పిమ్మట చతురస్తసేవ వైభవంగా నిర్వహించారు. సాయంకాలం సర్వభూపాల వాహనసేవ కూడా అత్యంత వైభవంగా నిర్వహింపబడినది. బ్రహ్మోత్సవాలలో గురువారం ఉభయదాతలుగా తెలంగాణా రాష్ట్ర కుమ్మరి కులసంఘం వారు వ్యవహరించారు. హైదరాబాదు వాస్తవ్యులు ఆమంచి నాగపరిమళ-శ్రీనివాస రావు దంపతుల ఆధ్వర్యంలో అనేకమంది కుమ్మరి కుల పెద్దలు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపన మండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హెూమం జరిపారు. ఆ తర్వాత అమ్మవారికి చతురస్తసేవ నిర్వహించారు. సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహనసేవ) వైభవంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమాలకు తెలంగాణా రాష్ట్ర కుమ్మరి సంఘం వారు పూజాదికములు నిర్వహింపజేయడమే గాక దాదాపు 1500 మందికి మహాన్నదానం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మరి సంఘం ప్రముఖులలో ఆమంచి రాజ్ ప్రదీప్-అనసూయ, ఆమంచి అనిల్ కార్తీక్-రాజేశ్వరి, ఆమంచి ధర్మరాజు వందన, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవునూరి రాంమూర్తి ప్రజాపతి, జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, నాంపల్లి ప్రభాకర్, నాంపల్లి శ్రీనివాస్, ఇద్దగిరి రమేష్ మూర్తి, ఆవూనూరి కుమారస్వామి, పాలడుగుల నాగరాజు, డా, రాజ్గోపాల్, సముద్రాల వెంకన్న, బాయికాడి కుమారస్వామి తదితరులతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి కుమ్మరి కుల సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిది

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల



**రాజేంద్రనగర్, మే 8(నిఘా న్యూస్):** అమాయకులను కాల్చిచంపిన ఉగ్ర మూకలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు వందనమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పాకిస్థాన్ లోని తీవ్రవాద స్థావరాలపై భారత్ దాడి నేపథ్యంలో,ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాటాడుతూ ఉగ్రవాద సంస్థలను కూకటివేళ్లతో సహా పెకిలించి వేసేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.పాకిస్థాన్ లోని తీవ్రవాద స్థావరాలపై భారత్ దాడికి రాష్ట్రం,దేశమంతా మద్దతు ఇవ్వాల్సిన అవసరముందన్నారు.పార్టీలకు అతీతంగా దేశమంతా సైన్యం వెంట నడుస్తుందన్నారు. భారతీయులందరం ఏకమై ఐక్యత చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద మూక నిర్మూలన కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన కోరారు.ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రపంచ దేశాలు భారతదేశానికి మద్దతు పలుకుతున్నాయన్నారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా మన దేశం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేసిందని తెలిపారు.ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పహల్గాం ఉగ్రదాడిలో మన దేశ అమాయక ప్రజలు మృతి చెందడంతో ప్రజలు కన్నీరు పెట్టిందని గుర్తు చేశారు.దేశ ఆర్మీ జవాన్లు ఉగ్రవాదుల నిర్మూలననే లక్ష్యంగా ఉగ్రవాదుల స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ దాడులను చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారన్నారు.మన దేశం వైపు చూడాలంటేనే భయపడే విధంగా పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై దాడి చేయడం సంతోషంగా ఉందన్నారు.దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిదన్నారు.ఆపరేషన్ సింధూర్ చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆకాక్షించారు.

# నీటిపారుదల రంగం పటిష్టతపై దృష్టి

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, మే 8 (నిఘా న్యూస్):** వనపర్తి నియోజకవర్గ పరిధిలో నీటిపారుదల రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్టపరిచేందుకు రూ. 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగంలో మౌళిక సదుపాయాలను మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టామన్నారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలో నీటిపారుదల రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్టపరిచేందుకు 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను పూర్తిస్థాయిలో తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు గొల్లపల్లి రిజర్వాయర్ బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటర్ సిస్టం బుద్ధారం కోడి ఎడమ కాలువ గణపురం లిఫ్ట్ సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ పరిధిలోని పలుచరులు కుండలు చెక్ డ్యాములు నిర్మాణాలు మలమంతులను వెంటనే డిపాటాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. పంటలను పరిరక్షించడంతో పాటు సారవంతమైన భూములను గుర్తించడం, సాగునీటి నిర్వహణలో సరికొత్త మేలుకవలు గుర్తించడం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించ నున్నట్లు ఆయన తెలిపారు.వనపర్తి నియోజకవర్గ పూర్తిస్థాయిలో తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సీఈ సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఈ కేశవరావు,జగన్మోహన్ రెడ్డి, డిఈ నరేందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్, వెంకటరమణ దేవి,రాజ్ కుమార్, కిరణ్ కుమార్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చండీశ్వరి సేవలు అందరికీ ఆదర్శనీయం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్, మే 8 (నిఘా న్యూస్):** వైద్య ఆరోగ్యశాఖలో సి హెచ్ ఓ చండీశ్వరి చేసిన సేవలు వైద్య సిబ్బందికి ఆదర్శనీయమైనవి అని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్. చండీశ్వరి సేవలను అభినందించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో సి హెచ్ ఓ చండీశ్వరికి పదవి విరమణ సన్మాన సభ నిర్వహించారు. పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చండీశ్వరి ఆరోగ్య కార్యకర్తగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరి, వివిధ ఉన్నత పదవులు పొంది, సుదీర్ఘకాలంగా 40 సంవత్సరాలు ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజలతో మన్ననలు పొందారని పేర్కొన్నారు. నిబద్ధతతో, అంకిత భావంతో విధులు నిర్వహించే వారని అన్నారు. సమన్వయంతో ఉండేవారని గుర్తు చేశారు. ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయించడంతో ఉన్నతాధికారుల ప్రశంసలు సైతం పొందారని వారిని అభినందించారు. వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్,జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి. శ్రీనివాసులు, మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సి.హెచ్.ఓ చంద్ర ప్రకాష్, జిల్లా జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాల మేనేజర్ అనురాధ, డాక్టర్లు, వైద్య సిబ్బంది, యు. డి. సి. టి.రాజేశ్వరి, జిల్లా ఆరోగ్య కార్యాలయ సిబ్బంది, బంధు మిత్రులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

### ఈ సమ్మెలో పాల్గొనండి అంటూ ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చిన సిఐటియు నేతలు



**ఘట్కేసర్, మే 8 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వము తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని గురువారము నాడు ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో సిఐటియు సీనియర్ నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్ సబిత లు మున్సిపల్ కార్మికులతో కలిసి వారు సమ్మె నోటీసును సమర్పించారు. ఈ సందర్భంగా చింతల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ మే 20న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగస్తులు, ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు కనీస ప్రాథమిక హక్కులు కూడా లేకుండా చేస్తుందని చెప్పారు. రాజ్యాంగబద్ధంగా కల్పించబడ్డ హక్కులను కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు. వందేళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర మతోన్మాద బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి దాని స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల శ్రమనుదోచి కార్పొరేట్ దిగ్గజాలకు దాచిపెడుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. తక్షణమే లేబర్ కోడ్ లు రద్దు చేయాలన్నారు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం కార్మికుడి కనీస వేతనం 26,400 ఇవ్వాలని తీర్పునిచ్చిందని ఆయన తెలిపారు. కానీ పాలకులు ఏమాత్రం పట్టించుకోకుండా వెట్టిచాకిరి బానిస గిరి చేయించుకుంటున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘట్కేసర్ మండల పరిధిలోని పలు గ్రామాలు మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని కార్మికులు కుటుంబాల పోషణ భారము పెరిగిందని ఆయన వివరించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె కార్మికులు కర్షకులు దేశ ప్రజలందరి హక్కులు ప్రతిబింబించే విధంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సమ్మె తిరుగుబాటు బావుట ఎగురవేస్తుందన్నారు. కార్మికులు ఉద్యోగులు, ప్రజలు మే 20న సార్వత్రిక సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ బాలరాజు, సిహెచ్ సత్యమ్మ, పద్మ, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనిధి ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం



**తిరుపతి, మే 8( నిఘా న్యూస్):** అభయహస్త గోవింద సేవ మండలి వారు ప్రొప్రైటర్ వేలూరు జగన్నాథంను వేద ఆశీర్వచనాలతో ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంను ఘనంగా నిర్వహించారు. తిరుపతి రేణిగుంట చెన్నై బైపాస్ మార్గంలోని తూకివాకం దగ్గర ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను సేకరించి వాటిని ముడిచరుకుగా మార్చి కర్ణాటక కు సరుకును తరలించే ఫ్యాక్టరీని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిడిపి బీసీ నాయకులు ఫ్యాక్టరీ ప్రొప్రైటర్ వేలూరు జగన్నాథం గురువారం ఘనంగా ప్రారంభించారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గల్లా రాజశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఐదు మంది కార్మికులతో ప్రారంభించారు. సంవత్సరంలో 50 మంది కార్మికులకు పని కల్పించాలని ఆ విధంగా అభివృద్ధి చెందాలని ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం తగు సూచనలు సలహాలతో అభినందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ తిరుమల శ్రీవారి ప్రసాదాలను కార్మికులకు కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు బట్టలు స్వీట్స్ ప్యాకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పతాంజలి గురువులు జగన్నాథం దంపతులను దృశ్యాలు వాళ్లకు అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గల్లా రాజశేఖర్ నాయుడు, సంకల్ప హాస్పిటల్ డైరెక్టర్ బండ్ల సోమేశ్వర్ అలాగే పతాంజలి యోగ బృందం ప్రభాకర్ గురువు, చంద్రమౌళి, చంద్రశేఖర్, శ్యాంబోల హరి, చంద్రారెడ్డి, త్యాగరాజులు జగన్నాథం కుటుంబ సభ్యులు హేమావతమ్మ, బావన, రోహిత్ బాబు, కామేశ్వరమ్మ, షణ్ముఖప్రియ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## షేక్ హబీబుల్లాను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ బత్తాలా



**రైల్వేకోడూరు, మే 8 (నిఘా న్యూస్):** రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఓబిలి గ్రామనివాసి టిడిపి నేత మాజీ సర్పంచ్ షేక్ హబీబుల్లా పెరాల్సిస్ వచ్చి హాస్పిటల్లో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద బెడ్ రెస్ట్ లో ఉండగా గురువారం వారి ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించి తొందరగా కోలుకునే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ





**రైల్వేకోడూరు, మే 8 (నిఘా న్యూస్):** రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఓబిలి గ్రామనివాసి టిడిపి నేత మాజీ సర్పంచ్ "షేక్ హబీబుల్లా" పెరాల్సిస్ వచ్చి హాస్పిటల్లో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద బెడ్ రెస్ట్ లో ఉండగా గురువారం నలాల్ వారి ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించి తొందరగా కోలుకునే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూరెళ్ళ



**ఆత్మకూరు, మే 8 (నిఘా న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాలో డి సి సి బి మాజీ చైర్మన్ టాస్కర్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేందర్ రెడ్డి కేక్ కట్ చేసి ఆత్మకూరు ఏ మండలం కూరెళ్ళ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేసినారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య మాజీ సర్పంచ్ ఉప్పల నరసింహ ,కోరెళ్ళ మణికుమార్ హనుమంతుల కుమార్ నిమ్మల అశోక్ పున్నం మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన కంది



**హబ్సిగూడ, మే 8 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ లోహబ్సిగూడ వీధి నెంబర్ 8, లో వసంత విహార్ నగర్ కాలనీలో గల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పొంగి పొర్లడంతో సమస్యపై వసంత విహార్‌నగర్ కాలనీ, పెద్దలు గురువారం సాయంత్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకు రావడంతో సంబధిత అధికారులతో సమావేశమై చర్చించి వెంటనే డ్రైనేజీ క్లీనింగ్ లారీ నీ పిలిపించి క్లీనింగ్ చేయించి భవిష్యత్తులో కాలనీ డ్రైనేజ్ సమస్యలను త్వరలోనే సమస్యకు పూర్తి స్థాయి పరిష్కారం చేపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, విజయకుమార్ , హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మా), కాలనీ పెద్దలు, వెంకటయ్య, ఉపేందర్, ప్రభాకర్,డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న సుమన్ నాయక్ పాల్గొన్నారు.

# టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన నితీష్ రాణా

### రాజస్థాన్ జట్టులోకి లువాన్-డ్రే ప్రిటోరియస్



రాజస్థాన్ రాయల్స్‌కు ఐపీఎల్ 2025 చాలా దారుణంగా ఉంది. ఆ జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు రాజస్థాన్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. నిజానికి నితీష్ రాణా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. నితీష్ రాణా స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన బలమైన ఆటగాడిని జట్టులో చేర్చారు.రాజస్థాన్ స్టార్ ఆటగాడు నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న తర్వాత రాజస్థాన్ రాయల్స్ 19 ఏళ్ల దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం ఆటగాడు లువాన్-డ్రే ప్రిటోరియస్‌ను జట్టులోకి చేర్చుకుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఇప్పటికే ఎడమచేతి వాటం బ్యాటర్ యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ ఉన్నారు. ఇద్దరు లెఫ్టార్మ్ బ్యాటర్లు ఉండగానే.. మరో ఎడమచేతి వాటం బ్యాటర్ ను రాజస్థాన్ రాయల్స్ జట్టులో చేర్చుకుంది.లువాన్ ఇప్పటికే దక్షిణాఫ్రికా ప్రీమియర్ టీ20 క్రికెట్ లీగ్ అయిన %ూూ%20లో పార్ల్ రాయల్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. %ూూ%20 2025లో ప్రిటోరియస్ క్రికెట్ అభిమానులలో చాలా ఖ్యాతిని సంపాదించాడు. తన మొదటి ఎలైట్ ఫ్రాంచైజ్ టోర్నమెంట్ ఆడిన ఈ యువకుడు 166.81 స్ట్రైక్ రేట్‌తో 397 పరుగులు సాధించాడు. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.ఈ టోర్నమెంట్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆటగాళ్ల గాయాలతో ఇబ్బంది పడుతోంది. కెప్టెన్ సంజు శాంసన్ కూడా గాయం కారణంగా అనని మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఇది కాకుండా రాజస్థాన్ రాయల్స్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ కూడా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరంగా ఉన్నాడు.

# నా కెరీర్ చివరి స్టేజీలో ఉంది

### వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు

### చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ



తన కెరీర్ చివరి స్టేజీలో ఉందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అంగీకరించాడు. అయితే వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన తనకు లేదని, సమయం వచ్చినప్పుడు దీనిపై నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో సీఎస్కే విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ తన కెరీర్ చివరి దశలో ఉందని, రిటైర్మెంట్ సమయం దగ్గర పడిందని హింట్ ఇచ్చాడు. ప్రేక్షకులకు ధోని కృతజ్ఞతలు తెలిపాడు.గత నాలుగేళ్ల నుంచి ఐపీఎల్ ప్రారంభం, ముగింపు సమయాలలో చర్చకు వచ్చే అంశం ఎంఎస్ ధోని రిటైర్మెంట్. బుధవారం కేకేఆర్‌పై మ్యాచ్ తర్వాత ధోనీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఎల్లప్పుడూ అభిమానుల నుంచి ప్రేమ పొందుతున్నాను. వారు నన్ను ఎంతగానో ఆదరిస్తున్నారు. అయితే నా వయసు 42 ఏళ్లు అని మర్చిపోకండి. ఇప్పటికే సుదీర్ఘకాలం క్రికెట్ ఆడేశాను. చాలా మందికి నా చివరి మ్యాచ్ ఎప్పుడు అనేది తెలియదు (నవ్వుతూ..). కనుక అభిమానులు వచ్చి నా ఆట చూడాలనుకుంటున్నారని' అన్నాడు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. నేను కెరీర్ చివరి దశలో ఉన్నానన్న విషయాన్ని అంగీకరించక తప్పదు. ఈ వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. ఈ ఐపీఎల్ ముగిసిన తర్వాత 6 నుంచి 8 నెలలు కష్టపడి వర్కౌట్ చేస్తాను. నా శరీరం ఒత్తిడిని తట్టుకోగలదా, ఆడేందుకు సహకరిస్తుందా లేదా అని చూడాలి. అకానీ రిటైర్మెంట్‌పై ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదు. అభిమానులు నాపై చూపే ప్రేమ, చూపించే ఆధరణ ఎన్నటికీ మరిచిపోలేదు" అని ధోనీ వ్యాఖ్యానించారు. మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. ఓ దశలో రెండు వందల మార్క్ దాటుతుం దనిపించినా.. సీఎస్కే బౌలర్లు చివర్లో కట్టడి చేయడంతో కేకేఆర్ బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయారు. కేకేఆర్ కెప్టెన్ కెప్టెన్ అజింక్య రహానే (48) మరోసారి రాణించాడు. ఆల్ రౌండర్ ఆండ్రే రస్సెల్ (38) పరవాలేదనిపించాడు. మనీష్ పాండే ( 36 నాటౌట్) నెమ్మదిగా ఆడాడు. ఛేజింగ్ లో సీఎస్కే బ్యాటర్ల తడబాటుకు లోనయ్యారు. ఓపెనర్లు ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యారు. ఓ దశలో చెన్నై సూపర్ సూపర్ కింగ్స్ 60 పరుగులకే 5 వికెట్లు కోల్పోవడంతో ఓటమి ఖాయమని అంతా అనుకున్నారు. డెవాల్డ్ బ్రేవిస్ (52 పరుగులు, 25 బంతులు, నాలుగు సిక్సర్లు, నాలుగు ఫోర్లు) అర్ధశతకంతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. పవర్ హిట్టర్ శివమ్ దూబే (45 పరుగులు, 40 బంతులు, మూడు సిక్సర్లు, రెండు ఫోర్లు) 6వ వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం మ్యాచ్ ను సీఎస్కే వైపు తిప్పింది. మరో రెండు బంతులు మిగిలుండగానే 19.4 ఓవర్లలో 8 వికెట్లకు సీఎస్కే 183 పరుగులు చేసి కేకేఆర్ మీద ఉత్కంఠ పోరులో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ.. కెరీర్ చివరి దశలో ఉంది, అయితే నా వయసు 42 ఏళ్లు అని అంతా గుర్తుంచుకోవాలి. ఇప్పుడే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు. వచ్చే సీజన్ వరకు బాడీ సహకరిస్తే బరిలోకి దిగుతానని రిటైర్మెంట్ ఊహాగానాలకు మరోసారి చెక్ పెట్టాడు.

# ఆలోచించాకే రిటైర్మెంట్‌పై నిర్ణయం

### టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ



టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీసెంట్‌గా టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంచ్ ప్రకటించి ఫ్యాన్స్‌కు షాకిచ్చాడు. సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్లు బుధవారం సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటించాడు. ఈ నేపథ్యంలో రోహిత్ తాజాగా ఓ యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నాడు. ఇందులో టెస్టు కెరీర్, ఫ్యూచర్ ప్లాన్స్ గురించి రోహిత్ పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నాడు. టెస్టు ఫార్మాట్ అద్భుతమైన ఆట అని రోహిత్ అన్నాడు. రెడ్ బాల్ క్రికెట్ ఆడడం తనకు ఫుల్ మజానిస్తుందని పేర్కొన్నాడు. 'టెస్టు క్రికెట్ అనేది ఛాలెంజింగ్ గేమ్. అదే అసలైన క్రికెట్. టెస్టు మ్యాచ్ గెలిచినప్పుడు వచ్చే కిక్కే వేరు. ఫుల్ మజా వస్తుంది. నా కెరీర్‌లో 60-65 టెస్టులు ఆడి ఉంటా. అందులో ఎన్ని మ్యాచ్‌ల్లో గెలిచానో అన్నింటినీ బాగా సెలబ్రేట్ చేసుకున్నాం' అని రోహిత్ అన్నాడు. ఈ పాడ్‌కాస్ట్‌లో 2023 వన్డే వరల్డ్‌కప్ హార్ట్‌బ్రేక్ గురించి చెప్పాడు. ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత దాదాపు 15 రోజులు ఒంటరిగా గడిపానని అన్నాడు. 'అసలు ఆ ఫైనల్ ఎలా ఓడిపోయామో అర్థం కాలేదు. నిరాశకు గురయ్యా. దీంతో విదేశాలకు వెళ్లిపోయా. 10-15 రోజులు ఎవ్వరినీ కలువలేదు. ఓటమిని తట్టుకోవడం అంత ఈజీ కాదు. ఆ వరల్డ్‌కప్ కోసం ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్నాం. కానీ, అది మన చేతుల్లోంచి జారిపోయింది' అని వరల్డ్ కప్ ఓటమి గురించి చెప్పాడు. ఇదే పాడ్‌కాస్ట్‌లో ఫ్యూచర్ ప్లాన్ గురించి అడగ్గా హిట్?మ్యాన్ రిప్లై ఇచ్చాడు. 2023లో మిస్ అయిన టార్గెట్, 2027లో ఛేదించాలనుకుంటున్నావా అని హోస్ట్ అడగ్గానే, రోహిత్ 'కచ్చితంగా' అంటూ జవాబిచ్చాడు. '2027 వన్డే వరల్డ్‌కప్‌లో ఆడాలని నా మనసులో ఉంది. 2023లో మిస్సైన ట్రోఫీ 2027లో సాధిస్తే నిజంగా బాగుంటుంది' అని రోహిత్ తన మనసులోని మాట బయటపెట్టాడు. రోహిత్ రిటైర్మెంట్‌పై చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ స్పందించాడు. 'టెస్టులకు రిటైర్మెంట్ ఇవ్వాలనేది ఇప్పటికిప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. ఫామ్ కోల్పోవడంతో గుడ్ బై చెప్పాడనే రూమర్లు కరెక్ట్ కాదు. తొందరపడి తప్పుకోలేదు. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలని టీ20ల నుంచి వైదొలిగినట్లే, టెస్టుల నుంచి తప్పుకున్నాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్ గెలవాలని భావించాడు. కానీ, భారత్ ఫైనల్‌కు వెళ్లలేదు. ఇప్పుడు రోహిత్ టార్గెట్ వన్డే ప్రపంచకప్ 2027పైనే ఉంటుంది. అది గెలిచాక క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాలని నేనూ కోరుకుంటున్నా' అని దినేశ్ వెల్లడించారు.

# వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర

### మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా



చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన కీలక మ్యాచ్ లో ఓడిన బాధలో ఉన్న కోల్ కతా నైట్ రైడర్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర చేసింది. అభ్యంతరకరంగా సిగ్నల్ చేసినందుకుగాను అతడిపై కొరడా ఝుళిపించింది. బుధవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కోల్ కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 48, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తా చాటాడు. బౌలర్లలో నూర్ అహ్మద్ నాలుగు వికెట్లు తీశాడు. ఛేజింగ్ లో చెన్నై 19.4 ఓవర్లలో 8 వికెట్లకు 183 పరుగులు చేసింది. డెవాల్డ్ బ్రివిస్ విధ్వంసకర ఫిఫ్టీ (25 బంతుల్లో 52, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వైభవ్ అరోరా కు మూడు వికెట్లు దక్కాయి. అయితే ఈమ్యాచ్ లో బ్రివిస్ ను ఔట్ చేసిన తరవాత ఇక ఇక్కడి నుంచి వెళ్లిపో అన్నట్లుగా వరుణ్ చేతితో సంజ్ఞ చేశాడు. తాజాగా దీనిపై ఐపీఎల్ యాజమాన్యం కన్నెర్ర చేసింది. ఐపీఎల్ ప్లేయర్ల ప్రవర్తన నియామవళిని ఉల్లంఘించినందుకుగాను అతనికి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది. అతను పాల్పడిన నేరం ఆర్టికల్ లోని 2.5లోని లెవల్ 1 కిందకి వస్తుందని మ్యాచ్ రిఫరీ నిర్ణయించి, జరిమానా విధించి, ఒక డీ మెరిట్ పాయింట్ కూడా కేటాయించినట్లు పేర్కొంది. రిఫరీ నిర్ణయమే ఫైనల్ అని దీనిపై ఇక వాదోపవాదాలకు అవకాశం లేదని తెలిపింది. మరోవైపు గతేడాది చాంపియన్ గా నిలిచి, ఈ ఏడాది డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన కేకేఆర్ ప్లే ఆఫ్ రేస్ ఎలిమినేషన్ ముంగిట నిలిచింది. ఇప్పటివరకు 12 మ్యాచ్ లు ఆడిన ఆ జట్టు ఐదు విజయాలు, ఒక రద్దుతో కలిపి 11 పాయింట్లతో ఉంది. లీగ్ లో ఇంకా రెండు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. కేకేఆర్ ఆడాల్సిన మ్యాచ్ ల విషయానికొస్తే ఈనెల 10న హైదరాబాద్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ తో అలాగే ఈనెల 17న రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో బెంగళూరులో మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్ లు గెలవడంతోపాటు మిగతా జట్ల ఫలితాలు కూడా కేకేఆర్ కు అనుకూలంగా రావాల్సి ఉంది. ఏదేమైనా మూడుసార్లు చాంపియన్ గా నిలిచిన కేకేఆర్ ఈసారి మాత్రం ప్లే ఆఫ్స్ కు చేరుకోవడం చాలా కష్టంగా మారింది. ఇక ఈ సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, సన్ రైజర్స్ ఆల్రెడీ ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ ఆదివారం వరకు ప్లే ఆఫ్ విషయంలో మరింత క్లారిటి వచ్చే అవకాశముంది. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ టాప్ ప్లేస్ లో నిలిచింది.

# రక్తదానం చేసిన విశాఖ కలెక్టర్



**విశాఖపట్నం, మే 8 (నిఘా న్యూస్):** విశాఖపట్నంలోని రెడ్ క్రాస్ మెయిన్ బ్రాంచ్ లో బ్లడ్ డొనేషన్ క్యాంపును కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ రక్తదానం చేశారు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.జిల్లా రెవిన్యూ అసోసియేషన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించారు.

# వృద్ధి దిశగా సత్వా సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్

**హైదరాబాద్, మే 8 (నిఘా న్యూస్):** అరోమా, గృహ అలంకరణ ఉత్పత్తుల ప్రముఖ తయారీదారు సత్వా సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్ సుస్థిర దీర్ఘకాలిక వృద్ధి దిశగా పయనిస్తోందని సత్వా సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్ ఎండీ ఎంఐటి తరుణ్ కుమార్ బ్రహ్మభట్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 31 తో ముగిసిన నాల్గవ త్రైమాసికం, పన్నెండు నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించారు. క్యూ-4 ప్రాఫిట్ పెరిగి 74.5శాతం వృద్ధి సాధించిం దన్నారు. రూ.48 కోట్ల రైట్స్ ఇష్యూ సాధించిందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**పొద్దుటూరు, మే 8 (నిఘా న్యూస్):** కమలాపురం ఎర్రగుంట్ల మార్గ మధ్యలో తూఫాన్, స్విఫ్ట్ వాహనాలు ఢీకొని ఒక మహిళ మృతి, ఆరుమందికి గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే కమలాపురం ఎస్ ఐ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ వాసు, ఎర్రగుంట్ల ఎఎస్ఐ గురు శంకర్ రెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు. గాయపడ్డ వారిని ప్రొద్దుటూరు ఆసుపత్రి లో చేర్చారు.



# భారత అమ్ములపొదిలో అద్భుత అస్త్రం

### డస్సాల్ట్ రాఫెల్‌తో విరుచుకుపడుతున్న భారత్

**న్యూఢిల్లీ, మే 8 (నిఘా న్యూస్):** డస్సాల్ట్ రాఫెల్. భారత సైన్యం అమ్ముల పొదిలో ఓ అద్భుత అస్త్రం ఇది. సైనిక భాషలో చెప్పాలంటే డస్సాల్ట్ రాఫెల్‌కు అర్థం వాయు వేగం, అంతకు మించి అగ్ని విస్ఫోటనం. ఇది ఫ్రెంచ్ ట్విన్-ఇంజిన్, కనార్డ్ డెల్టా వింగ్, మల్టీరోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్. డస్సాల్ట్ ఏవియేషన్ డిజైన్ చేసిన యుద్ధవిమానం ఇది. విస్తృత శ్రేణి ఆయుధాలతో కూడిన డస్సాల్ట్ రాఫెల్ ఆధిపత్యం మామూలుగా ఉండదు. వైమానిక నిఘా, గ్రౌండ్ సపోర్ట్, ఇన్-డెప్త్ స్ట్రైక్, యాంటీ-షిప్ స్ట్రైక్‌లతో పాటు న్యూక్లియర్ డిటరెన్స్ మిషన్‌లను నిర్వహించడానికి ఇది అనువైన యుద్ధ విమానం. దీన్నొక సర్వశక్తివంతమైన విమానంగా చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

జూలై 27, 2020న అధికారికంగా రాఫెల్‌ను తనలో చేర్చుకున్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ మొదటి ఐదు జెట్‌లను అంబాలా ఎయిర్ బేస్‌లో ల్యాండ్ చేసింది. ఏప్రిల్ 2022 నాటికి మొత్తంగా 36 రాఫెల్ జెట్‌లు ఇండియన్ ఆర్మీలో భాగమయ్యాయి. సైన్యానికి అదనపు బలంగానిలుస్తున్నాయి.

### గరిష్టవేగం గంటకు 1912 కిలోమీటర్లు



15.27 మీటర్ల పొడవు, 5.34మీటర్ల ఎత్తుండే ఈ ఫైటర్ జెట్ గరిష్ట వేగం గంటకు 1912 %ఎఎ% కాగా.. ఆ సమయంలో మాక్ 1.8 లెవల్‌లో ఎగరగలదు. గంటకు 1,390 కిలోమీటర్ల స్పీడులో దూసుకెళ్తుంది. మూడు ట్యాంకులతో సహా చొచ్చుకుపోయే సామర్థ్యం ఈ రాఫెల్ ఫైటర్ జెట్ సొంతం. మల్టీ రోల్ ఫైటర్‌గా యుద్ధంలో దూసుకుపోయే ఈ మేడిన్ ఫ్రాన్స్ యుద్ధ విమానం ఫ్రెంచ్, భారత్, ఈజిప్టు సైన్యాల్లో భాగంగా ఉంది.

# సబ్సిడీతో డిఎన్‌టి సంఘాల వ్యాపార ఉత్పత్తులు ప్రారంభం

**తిరుపతి, మే 8 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం డి ఎన్ టి సంఘాలకు ఎన్ ఎస్ ఎఫ్ డి సి చే రివాల్వింగ్ ఫండ్ తో తయారుచేసిన వ్యాపార ఉత్పత్తులను ప్రారంభించారు. కే ఏపీ డీఎన్టీ సీడ్స్ ప్రాజెక్ట్ సీనియర్ ఆఫీసర్ , ఎన్ ఐ ఎంఎస్ఎంఈ) సూర్య ప్రకాష్ గౌడ్ గురువారం పుత్తూరు మండలంలోని కళ్యాణపురం ఎస్టీ కాలనీ, గోపాల కృష్ణాపురం ఎస్టీ కాలనీల యందు డిఎన్టి సంఘాల సభ్యులు కేంద్ర సాంఘిక, సాధికారత సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ సంచార జాతులు సంచార తెగల బోర్డు( డిఎన్టి బోర్డు) మరియు ఎన్ఎస్ఎఫ్‌డి సి అండ్ ఎన్ఐఎంఎస్ఎంఎ సంయుక్త సహ కారంతో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపార ఉత్పత్తుల షాపులను (ఫినాయిల్ తయారీ, పిండి రుబ్బే మిషన్, చిల్లర అంగడి, టిఫిన్ సెంటర్, కూరగాయల వ్యాపారాలు ప్రారంభించారని పల్లం అమర్నాథ్ ఆ ప్రకటనలో తెలిపారు .ఈ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ డిఎన్టి సీడ్స్ ప్రాజెక్ట్ సీనియర్ ఆఫీసర్ కే. సూర్య ప్రకాష్ గౌడ్ చే రిబ్బన్ కట్ చేసే ప్రారంభించడం జరిగిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా డిఎన్టియు ప్రాజెక్ట్ ఇన్చార్జి, పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు పి అమర్నాథ్ తెలియజేశారు. షాపులు ప్రారంభ అనంతరం ముఖ్యఅతిథి కే సూర్య ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిఎన్టి బోర్డు ద్వారా సంచార జాతులు సంచార తెగల కులాలు ఏర్పాటు చేసుకున్న మహిళా సంఘాల సభ్యులకు ఇటీవల బ్యాంకుల ద్వారా రెవలింగ్ ఫండ్ పంపిణీ జరిగింది, ఈ ఫండ్ ద్వారా సభ్యులందరూ ఉమ్మడిగా ఏర్పడి వ్యాపార ఉత్పత్తుల షాపులను ప్రారంభించుకోవడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. అలాగే క్రమం తప్పకుండా బ్యాంకు లావాదేవీలు చేసి వ్యాపార అభివృద్ధికి కావలసిన మెళుకువలు శిక్షణను కూడా డి అండ్ డి బోర్డు నుండి పొంది వస్తువు కొనుగోలు అమ్మకాలు, డిజిటల్ మార్కెటింగ్, నాణ్యత, ఖర్చులు జమల పట్ల మరింత అవగాహన పెంచుకొని వినూత్నమైన వ్యాపార కార్యక్రమంతో సంకల్ప సిద్ధితో ఐక్యంగా పనిచేసే కుటుంబానికి మరింతగా దోహదపడాలని ఆయన సూచించారు. అలాగే వీరికి కావలసిన మరింత ఎక్స్పోజర్ శిక్షణలు కోసం క్షేత్ర స్థాయిలో సందర్శింపజేసి నైపుణ్య మెలికలు పెంచుతామని వారికి వివరించారు. అలాగే ఎంట్రీ ప్రోగ్రామ్ ఆక్టివిటీ ద్వారా వచ్చే నిధులను గ్రామంలో ఉన్న మౌలిక వసతులైన వీధిలైట్లు, రోడ్ రిపేర్లు మురికినీటి కాలువ రిపేర్లు కమ్యూనిటీ భవనం రిపేరు, తాగునీటి పైపుల లైన్ రిపేర్లు, రోడ్డు రిపేర్లకు వినియోగించుకోవచ్చని ఆయనే వివరించారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లా డిఎన్టి సీడ్ ప్రాజెక్టు ఇంచార్జ్ , పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు పి అమర్నాథ్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులను పాఠశాలలో కళాశాలలో పంపి వారి ఉన్నత విద్యావంతులు చేసినట్లయితే డిఎన్టి బోర్డు ద్వారా అత్యున్నత స్థాయి శిక్షణలో కూడా ప్రభుత్వమే పూర్తిగా నిధులు భరించే అవకాశం ఉందని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పరివర్తన సేవా సంస్థ కార్యకర్తలు ఈ వెంకటలక్ష్మి, జి నాగమణి డిసిపి ఎం భారతి, సీసీపీలు కే పూజ శృతిలయ, హేమావతి, లీలావతి, లక్ష్మీ, ఈ పూజ, డిఎన్టి సంఘాలు లీడర్లు, సభ్యులు కమ్యూనిటీ లీడర్లు పాల్గొన్నారు. అనంతరం చివరగా సంఘ సభ్యులందరూ ఆనందం వ్యక్తం చేస్తూ డిఎన్టి బోర్డు కు ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ఐఎంఎస్ఈ వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.





# కెప్టెన్‌గా కేఎల్ రాహుల్..?

### ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపికపై కసరత్తు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని తెలిపాడు. రోహిత్ శర్మ ఆకస్మిక నిర్ణయంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది. ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. అంతేకాకుండా ఇటీవల టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియా గడ్డపై 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఈ వైఫల్యంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలోనే భారత సెలెక్టర్లు టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త జట్టును తయారు చేయడంపై ఫోకస్ పెట్టారు.ఓవైపు ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతుండగానే మరోవైపు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయడంపై సెలెక్టర్లు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తమ ప్రణాళికలను రోహిత్ శర్మకు స్పష్టంగా తెలియజేయడంతోనే అతను రిటైర్మెంట్ ప్రకటించినట్లు అర్థమవుతోంది. మరో వారం రోజుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత టెస్ట్ జట్టును ప్రకటించే అవకాశం ఉంది.టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌తో పాటు జస్‌ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి.

# 14వ పోప్ ఎన్నిక



**న్యూఢిల్లీ, మే 8 (నిఘా న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగా 140 కోట్ల మంది క్యాథలిక్లకు అత్యున్నత మతాధికారిగా సేవలు అందించబోయే తదుపరి పోప్ను ప్రకటించారు. క్యాథలిక్ చర్చి కార్డినల్స్ తదుపరి పోప్ను ఎన్నుకున్నారు. సెయింట్ పీటర్స్ స్క్వేర్లో సీనియర్ కార్డినల్స్ అమెరికాకు చెందిన రాబర్ట్ ప్రీవోస్ట్ క్యాథలిక్ చర్చికి కొత్త పోప్ అని ప్రకటించారు. ప్రీవోస్ట్ ను పోప్ లియో 14గా పిలుస్తారు.

## అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోండి



బాలాపూర్, మే 8 (నిఘా న్యూస్): బాలాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు నుండి కొంతమోని కుంట వరకు ఉన్న నీటి కాలువ రియల్ ఎస్టేట్ వ్యాపారల ఆక్రమణలనుండి కాపాడాలని బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బాలాపూర్ ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించినట్లుగా సభ్యులు తిమ్మని గిరీష్ తెలిపారు. సర్వే నంబర్లు 272, 273, 275, 276, 277, 278, 281 లలో ఉన్న ఈ నీటి కాలువను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మట్టితో పూడ్చి వేస్తూ, వ్యవసాయ భూమిలో అక్రమ లేఔట్ చేస్తున్నారని, కాలువను రక్షిస్తూ, అక్రమంగా లేఔట్ చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారని తెలిపారు. అక్రమ లేఔట్లు, నాలా కబ్జాలపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీ రాములు, పి ఉమేష్, సీహెచ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధ ఆరామాలు పరిరక్షించాలి

### పిట్టా వర ప్రసాద్ డిమాండ్



కాకినాడ, మే 8 (నిఘా న్యూస్): బౌద్ధ ఆరామాలు పరిరక్షించి,1949 యాక్ట్ రద్దు చేయాలని వర ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం బీహార్ రాష్ట్రంలోని బౌద్ధగయలో, భౌద్ద మా%శీ%కులు చేపట్టిన నిరాహారదీక్షలు 86 వ రోజుకు చేరుకొన్నాయి. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబెద్కర్ )జాతీయ కార్య దర్శి పిట్టా వర ప్రసాద్ దీక్షా శిబిరాన్ని సందర్శించి వారి న్యాయమైన డిమాండ్స్ కు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వారసత్వ సంపదగా నిలిచిన బౌద్ధ ఆలయాల సంరక్షణ, కాకుండా దేశంలోని బౌద్ధ ఆరామాలను కాపాడుకోనేందుకు చేస్తున్న దీక్షలు విజయ వంతం కావాలన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి న్యాయం చేయాలన్నారు.సాయంత్రం వరకు వారితో కలసి దీక్షలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన.. గుడిసె వాసులను ప్రభుత్వం ఆదు కోవాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



అబ్దుల్లాపూర్‌మెట్, మే 8(నిఘా న్యూస్): అగ్ని ప్రమాదానికి గురైన గుడిసె వాసులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూరు రెవిన్యూ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ 3 లో గురువారం మంచినీటి ట్యాంకులను ప్రారంభించి అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయిన గుడిసెల ప్రాంతాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, పానుగంటి పర్వతాలు,పల్లె నరసింహ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరి సింగ్ నాయక్, నవనీత, సైదులు, కేతరాజు నరసింహ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఫాంహౌస్‌లో పడుకుని...

# కేసీఆర్ పిచ్చి ప్రేలాపణలు

### ఏనాడూ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు ఇవ్వలేదు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మంలో, మే8 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలనను గాలికొదిలేసిందని,కేసీఆర్ ఫాంహౌస్‌లో పడుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పై పిచ్చి ప్రేలాపణలు చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలు, సమస్యలు తీర్చడంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని,ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారని అన్నారు. రూ.7 లక్షల కోట్లు అప్పుచేసిన గత పాలకులు ఏనాడూ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు ఇవ్వలేదని,తాము మాత్రం ఉద్యోగులకు జీతాలు సక్రమంగా చెల్లిస్తున్నామని చెప్పారు. ఇవాళ ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో మెడికల్ కాలేజీ భవన శంకుస్థాపనలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందజేసినట్లే ఉద్యోగులను కూడా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రభుత్వం దొరల కోసమో, పాలకుల కోసమే పనిచేసే ప్రభుత్వం కాదని, ప్రజల కోసం పనిచేసే పేదల ప్రభుత్వమన్నారు.

వైద్యం కోసం ఇక్కడి ప్రజలు హైదరాబాద్ రావాల్సిన పనిలేదని, ఖమ్మంలో త్వరలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మరిన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్లతో పాటు మొబైల్ క్యాన్సర్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి ఎనలేని ప్రాధాన్యమిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని రంగాలను విస్మరించిందని ఆరోపించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తల తాకట్టు పెట్టి విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం కొన్ని మెడికల్ కాలేజీలను వదిలేసి పోయిందని విమర్శించారు.

ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు మణిహారంగా మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. 36 ఎకరాల్లో రూ.166 కోట్లు ఖర్చు పెట్టి ఆధునిక హంగులతో కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని వెల్లడించారు. త్వరలో ఖమ్మంలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని ప్రజలు ఉపయోగించు కోవాలని సూచించారు.

## బుద్ధ వనంలో... అందాల భామలకు అందుబాటులో వైద్య సేవలు

### ఈనెల 12న సాగర్‌ను సందర్శించనున్న ప్రపంచ సుందరీ మణులు




నాగార్జునసాగర్, మే 8 (నిఘా న్యూస్): ఈనెల 12వ తేదీన మిస్ వరల్డ్ కాంపిటీటర్స్ నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని సందర్శిస్తున్నందున బుద్ధ వనములో మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు నలగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మెడికల్ క్యాంపు ఏర్పాటుకై బుద్ధవనం, విజయ విహార్ అతిథి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 12వ తేదీన మిస్ వరల్డ్ కాంపిటీటర్స్ నాగార్జునసాగర్ ను సందర్శిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటుకై మిస్ వరల్డ్ కాంపిటేటర్స్ సందర్శించే విజయ విహార్ అతిథిగృహం, బుద్ధవనాన్ని పరిశీలించమన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు ఎక్కువ సమయం కేటాయించే బుద్ధ వనం వద్ద మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. దీనితోపాటు స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో అన్ని వసతులతో, ఆధునిక మెడికల్ ఎక్యుప్మెంట్స్, వివిధ గ్రూపులకు చెందిన బ్లడ్ ప్యాకెట్లను అందుబాటులో ఉండే విధంగా ఒక ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారన్నారు. వీరితోపాటు డిప్యూటీ డిఎంహెచ్ఓ కేశ రవి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణకుమారి, పెద్దవూర మండల వైద్యాధికారి నగేష్, విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్, బుద్ధవనం ఈవో రవిచంద్ర తదితరులు ఉన్నారు.

## దృష్టి మరల్చి... దొంగతనాలకు పాల్పడుతున్న వారి అరెస్టు



అంబర్‌పేట, మే 8(నిఘా న్యూస్): దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను అంబర్ పేట క్రైమ్ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు వారి నుంచి రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మహ్మద్ హాఫీజుద్దీన్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. అంబర్ పేట తిరుమలనగర్ కు చెందిన ద్వారకప్రసాద్ అనే వ్యక్తి సిపిఎల్ రోడ్ లో గురుద్వారా పక్కన శ్రీబాలాజీ భావన్లల్ జ్యూయెలర్ షాపును నిర్వహిస్తున్నాడు. పాతబస్తీ సుల్తాన్ షాహి ప్రాంతానికి చెందిన సయ్యద్ ఆరీపుద్దీన్(40), షేక్ అహ్మదుద్దీన్(45), నసీం బేగం(40), ఖయాం సుల్తానా (72) లు నలుగురు కలిసి ఈ నెల 5వ తేదీన శ్రీబాలాజీ భావన్ లాల్ జ్యూయెలరీ షాపుకు వచ్చారు. నసీం బేగం తన చేతికి ధరించిన బంగారు గాజును తీసి తనకు డబ్బులు అవసరమున్నాయని, ఈ గాజును తీసుకొని డబ్బులు ఇవ్వాలని అడిగింది. దీనికిగాను రూ.2 లక్షలు ఇస్తానని షాపు యజమాని ద్వారకప్రసాద్ చెప్పాడు. దానికి వారు ఒప్పుకున్నారు. నసీం బేగం తన చేతికున్న గాజును తీసి అతనికి ఇచ్చింది. ఆ గాజును చెక్ చేయడానికి ద్వారకప్రసాద్ షాపులోకి వెళ్లాడు. ఇదే అదనుగా కౌంటర్ మీద పెట్టిన రూ.2 లక్షల నగదును నలుగురు తీసుకొని అక్కడి నుండి ఆటోలో పరారయ్యారు. అతను ఆందోళనతో వచ్చి చూడగా, కౌంటర్ పైన ఉంచిన రూ.2లక్షల నగదుతో పాటు నలుగురు కపించలేదు. సరికదా అతనికి బంగారు గాజు అని ఇచ్చింది రోల్డ్ గోల్డ్ అని తేలింది. దీంతో లబోదిబోమంటూ యజమాని ద్వారకప్రసాద్ వెంటనే అంబర్ పేట పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన క్రైమ్ పోలీసులు అన్ని కోణాలు దర్యాప్తు జరిపి గురువారం నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2 లక్షలతో పాటు రోల్డ్ గోల్డ్ గాజును పోలీసులు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.

## ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి



ఉప్పల్, మే 8 (నిఘా న్యూస్): ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి (78) గురువారం ఉదయం హబ్సిగూడలోని నివాసంలో మృతిచెందారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం మరింత క్షీణించి తుదిశ్వాస విడిచారు. 1945లో ఉప్పల్ పరిధి మల్లాపూర్ లో ఆయన జన్మించారు. మల్లాపూర్ జెడ్పిహెచ్ఎస్ లో 9వ తరగతి వరకు చదివారు. కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి జీవితాంతం అందులోనే ఉన్నారు. కాప్రా మున్సిపాలిటీ ఛైర్మన్, 2009 – 2014 వరకు రాజిరెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగారు. 2009లో ఉప్పల్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన టిఆర్ఎస్ అభ్యర్థి ముత్తిరెడ్డి యాదిగిరిరెడ్డిపై 28,183ఓట్ల మెజారిటీతో గెలిచారు. 2012లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా కొనసాగారు.2014లో పోటీ చేయకుండా తన సోదరుడు బండారి లక్ష్మారెడ్డిని పోటీలో నిలిపారు. రాజిరెడ్డి మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. రాజిరెడ్డి మృతిపట్ల వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించారు.శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి హబ్సి గూడ లోని మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభం అవుతుందని, నాలుగు గంటలకు అంత్యక్రియలు చీర్యాలలోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## చిట్వేల్‌లో వైభవంగా గంగమ్మ జాతర

### భక్తులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే శ్రీధర్





చిట్వేలి, మే 8 (నిఘా న్యూస్): చిట్వేలి పట్టణంలో ఘనంగా నిర్వహించిన శ్రీ గంగమ్మ తల్లి జాతర వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అమ్మవారి జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విందు భోజన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి జాతరలు ప్రజల భక్తి, సాంస్కృతిక ఐక్యతకు ప్రతిరూపంగా నిలుస్తాయి. గంగమ్మ తల్లి కృప మనపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నాను అని చెప్పారు.ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ చిట్వేల్ గంగమ్మ తల్లి జాతర ప్రతీ ఏడూ వైభవంగా జరుగుతుండటం ఆనందంగా ఉంది. ఇది మన భక్తి సంప్రదాయాల పరంపరకు నిదర్శనం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు భక్తులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో కాంగ్రెస్ నేతల కబ్జాలు

- ప్రభుత్వ భూములను నిస్సిగ్గుగా అమ్మేస్తున్నారు
- ఆక్రమ కట్టడాలను కబ్జాలు కూల్చి వేయండి
- పేట మాజీ మున్సిపాల్ చెర్మన్ ముని పల్లి సత్య నారాయణ కబ్జా కోరు..?
- కలెక్టర్ మేలుకోవాలి
- జిల్లా దనపు కలెక్టర్
- బిఆర్ఎస్ నాయకుల పిర్యాదు



సంగారెడ్డి, మే 8(నిఘా న్యూస్): జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ నేతలు అనేక అక్రమ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని సదాశివపేట బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ ఆరోపించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ కలసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సదాశివపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ చేర్మెన్ ముని పల్లి సత్య రాయణ అసైన్డ్ భూములను కబ్జా చేసి సొమ్ము చేసుకో%శీ%టున్నారని ఆరో పించారు. ప్రశ్నించిన వారిపై ఎవరికీ చెప్పు కుంటారో చెప్పు కొండి దౌర్జన్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఆక్రమ కట్టడాలు నిర్మించడం చట్టవిరుద్ధమని తెలిసిన ప్రభుత్వ భూములను టార్గెట్ చేస్తూ అసైన్డ్ భూముల్లో షెడ్ నిర్మాణం చేపడు తున్నారని పేర్కొన్నారు. నీరు పేదల జీవనోపాధి కోసం కేటాయించబడ్డ భూములను కాజేసారన్నారని పేర్కొన్నారు. అసైన్డ్ భూముల్లో అక్రమంగా కట్టడాలు నిర్మించడం ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రజల ఆస్తులను రక్షించే విదంగా ఉండాలని కాని కాంగ్రెస్ నాయకులు భక్షిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల పేరున భూములు బదిలీ చేయడం చట్ట విరుద్ధమన్నారు. కొంతమంది బడాబాబులు ఆండ దండాలను అడ్డం పెట్టు కొని ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెదల కొస%శీ% కేటాయించిన ప్రభుత్వ భూముల్లో వ్యాపార వాణిజ్యల కోసం అక్రమ నిర్మాణాలు చేయటం తగదని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ మంత్రి నా వెంట ఉన్నారు అంటూ అతనికి ముఖ్య అనుచరుడిని అని చెప్పు కొ%శీ%టు కబ్జాలకు పాల్పడటం తగదని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూములు అనన్యా క్రాంతం చేసిన రెవెన్యూ అధికారాలు కిమ్మన కుండా ఉండటం శోచనియమన్నారు. జిల్లాలో ఎక్కడ పడితే అక్కడ అక్రమ కట్టడాలు నిర్మించి ప్రభుత్వ భూములను అన్యక్రాంతం చేసున్నారని ఆరోపించారు. సదాశివపేటకు చెందిన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ భూములు కాపడాలని కోరుతున్నామని పేర్కొన్నారు. జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కు, రెవెన్యూ డివిజనల్ అధికారికి, మండల స్థాయి, మున్సిపల్ వివిధ శాఖల అధికారులకు వినపత్రలు సమర్పించారు. పేట మున్సిపాలిటీలో సర్వేనెంబర్ 592 /1/2/1 అసైన్డ్ భూముల్లో ఒక ఎకరంలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,డిమాండ్ చేశారు. రెవెన్యూ యత్రాంగం కళ్ళు గప్పి కాంగ్రెస్ నాయకులు అక్రమ నిర్మాణాలు చేపట్టిన అదుకారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. అక్రమ కట్టడాలపై రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమ కట్టడలకు విద్యుత్ కనెక్షన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వేంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయాలన్నారు. పేటలో అక్రమ సంపాదనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు ఉందన్నారు.అక్రమ కట్టడాలను కూల్చి వేసి, అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చింతా గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, తాజా మాజీ కౌన్సిలర్లు, పేట నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com